LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,300 | పేజీలు -12 | మంగళవారం - 24 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

మూడో స్థానంలో భారత్.. మోదీకి రెండో ర్యాంక్

ఆసియా పవర్ ఇండెక్స్ 2026 నివేదిక!

- ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన నేతగా ప్రధాని మోదీ
- తొలి స్థానంలో కొనసాగుతున్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్
- 2018 తర్వాత చైనాతో పవర్ గ్యాప్‌ను అత్యంత కనిష్ఠ స్థాయికి తగ్గించిన భారత్
- బ్రహ్మోస్ క్షిపణి విక్రయాలతో రక్షణ నెట్‌వర్క్ విభాగంలో భారత్‌కు తొమ్మిదో ర్యాంకు
- సంస్కృతి, దౌత్య సంబంధాల విభాగాల్లో భారీగా పెరిగిన భారత ప్రాబల్యం మిగతా 2 లో



పేదరికం అంటే డబ్బులు లేకపోవడమే కాదు..

లింక్డిన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి పోస్ట్ వైరల్

- ఒక్క అనారోగ్య సమస్య వస్తే పేద కుటుంబం మళ్లీ ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంటుందన్న నిర్మలా సీతారామన్
- 2011-2023 మధ్య 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని వెల్లడి
- దేశంలో తీవ్ర పేదరికం దాదాపుగా అంతరించిపోయిందని ప్రపంచ బ్యాంకు నివేదిక
- నగదు బదిలీలతో కాకుండా ఇంటింటికీ మౌలిక వసతులు కల్పించడంతోనే మార్పు అన్న నిర్మల మిగతా 2 లో





కూకట్‌పల్లిలో హుడా ట్రక్ పార్కింగ్ స్థలం వేలాన్ని వ్యతిరేకిస్తూ ఈటల రాజేందర్ ధర్నా

- ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ తరహాలో అమ్మడం సరికాదన్న ఈటల రాజేందర్
- నియోపోలిస్, గచ్చిబౌలి, ఐడీఎల్ భూముల వ్యవహారాలపై విచారణకు డిమాండ్
- భావితరాల కోసం ప్రభుత్వ భూములను కాపాడాలని వ్యాఖ్య

వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తాం

రాబోయే ఎన్నికలకు అవసరమైన వ్యవస్థ అంతా తయారవుతోంది

- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలెవరూ చింత పెట్టుకోవద్దు.. అదరవద్దు
- ప్రజా ప్రభుత్వం చేసిన మంచి పనులన్నీ ప్రజలకు గుర్తు చేస్తే చాలు
- క్షేత్రస్థాయికి వెళదాం.. పార్టీని మళ్లీ అధికారంలోకి తెద్దాం.. రాహుల్‌ను ప్రధానిని చేద్దాం
- పార్టీ కోసం కష్టపడే వారితో పాటు కష్టపడి చెడగొట్టేవారినీ గుర్తుంచుకుంటాం



హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, ఈసారి 119 అసెంబ్లీ స్థానాల్లో కోటి ఓట్లు టార్గెట్‌గా పెట్టుకున్నామని, 90 చోట్ల విజయం సాధిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాబోయే ఎన్నికలకు అవసరమైన వ్యవస్థ అంతా తయారవుతోందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలెవరూ చింత పెట్టుకోవద్దని, మిగతా 2 లో

కష్టకాలంలో ఏడేళ్ల పాటు పీసీసీ చీఫ్‌గా పనిచేశా: ఉత్తమ్ కుమార్ రెడ్డి



- నూతన ఇన్‌చార్జ్ బీఎం సందీప్‌తో భేటీ అయిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- గాంధీ భవన్‌తో తనకు ఎమోషనల్ అటాచ్‌మెంట్ ఉందన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తన శాఖలో ఒక్క రోజు కూడా విరామం లేకుండా పనిచేస్తున్నానని స్పష్టీకరణ

కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు

- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కేటీఆర్ వాస్తవాలు వదిలేసి సోషల్ మీడియా లోకంలోనే ఉంటున్నారని వ్యాఖ్య
- తమ గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందన్న విమర్శ



హైదరాబాద్: తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అందిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుంటే బీఆర్ఎస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్‌కు అధికారం అనేది ఇక కలేనని ఆయన వ్యాఖ్యానించారు. మిగతా 2 లో



నేపాల్‌కు భారత్ భారీ కానుక.. రూ.15,000 కోట్ల అభివృద్ధి ప్యాకేజీ

- నేపాల్ అభివృద్ధికి రూ.15,000 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిన భారత్
- ప్రధాని మోదీ, నేపాల్ ప్రధాని బాలేన్ షా మధ్య ఫలవంతమైన చర్చలు
- రెండు దేశాల మధ్య 8 కీలక అవగాహన ఒప్పందాలపై సంతకాలు
- కష్టకాలంలో భారత్ అండగా నిలుస్తుందని నేపాల్ ప్రధాని ప్రశంస

విశాఖలో ఆసియాన్-ఇండియా సదస్సు

బ్లూ ఎకానమీపై నారా లోకేశ్ కీలక ప్రసంగం

- విశాఖలో ఘనంగా ఆసియాన్-ఇండియా మారిటైమ్ సదస్సు
- ఏపీని గ్లోబల్ మారిటైమ్ గేట్‌వేగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- రాష్ట్రంలో శరవేగంగా నాలుగు నూతన పోర్టుల నిర్మాణం
- దుగరాజపట్నంలో రూ. 30 వేల కోట్లతో నౌకా నిర్మాణ క్లస్టర్
- విశాఖలో ఇటీవల రూ. 7,500 కోట్ల విలువైన ఒప్పందాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సముద్ర వాణిజ్యం, పారిశ్రామిక రంగానికి ప్రధాన గేట్‌వేగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో ఇండియా ఫౌండేషన్, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన మిగతా 2 లో

మావోయిస్టుల పునరావాసం.. రూ.5.59 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

- లొంగిపోయిన 214 మంది మావోయిస్టులకు రూ.5.59 కోట్లు విడుదల
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో లొంగుబాట్లు పెరిగాయన్న అధికారులు
- 2024 నుంచి ఇప్పటిదాకా 824 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఇప్పటివరకు మొత్తం 659 మందికి రూ.17.68 కోట్లు పంపిణీ

కాంగ్రెస్‌కు 90 సీట్లు ఎలా వస్తాయి? రేవంత్ రెడ్డికి బండి సంజయ్ ప్రశ్న

హామీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన సంజయ్

- నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2,500 ఏవని నిలదీత
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా



హైదరాబాద్: తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 90 స్థానాలు ఎలా వస్తాయంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కరీంనగర్‌లో పర్యటించిన ఆయన, పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏం హామీలను సమర్థవంతంగా అమలు చేశారని కాంగ్రెస్‌కు ప్రజలు 90 సీట్లు ఇస్తారు? అంటూ ఆయన నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలపై స్పందిస్తూ, యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చారా? అని సంజయ్ ప్రశ్నించారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీ ఎందుకు అమలు కాలేదని ఆరోపించారు. మిగతా 2 లో



మానవాళికి ప్రేమ, సేవలను నేర్పిన మహనీయుడు సత్యసాయి: చంద్రబాబు

- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా నివాళులర్పించిన చంద్రబాబు
- విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో సత్యసాయి అందించిన సేవలు చిరస్మరణీయమని వెల్లడి
- అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే సందేశం ఎప్పటికీ ఆదర్శనీయమని వ్యాఖ్య

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

పేదరికం అంటే డబ్బులు లేకపోవడమే కాదు..

లింక్డిన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి పోస్ట్ వైరల్

ఢిల్లీ: పేదరికం అంటే కేవలం ఆదాయం లేదా వేతనాల కొరత మాత్రమే కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. ఒకే ఒక్క అనారోగ్య సమస్య కుటుంబ పొదుపు మొత్తాన్ని తుడిచిపెట్టేసి మళ్లీ దారిద్ర్యంలోకి నెట్టేస్తుందని తెలిపారు.. కేవలం చేతికి డబ్బులు ఇవ్వడం ద్వారా పేదరికాన్ని కొలవలేమని, అలాగే పరిష్కరించలేమని పేర్కొన్నారు. సరైన ఇల్లు, రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వైద్యం లేని కుటుంబానికి ఆదాయం పెరిగినప్పటికీ ఎప్పుడూ ముప్పు పొంచే ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ వేదిక లింక్డిన్‌లో ఆమె ఒక ప్రత్యేక వ్యాసం రాశారు. భారత్‌లో పేదరికం తగ్గుముఖం పట్టడంపై ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా 'పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్' నివేదికను ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. ఈ నివేదిక ప్రకారం.. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో దాదాపు 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. అత్యంత తీవ్రమైన పేదరికం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని గుర్తుచేశారు. ఈ విజయం నగదు పంపిణీ వల్ల సాధ్యం కాలేదని, ప్రతి ఇంటి అవసరాలను గుర్తించి చేపట్టిన విధానాల వల్లే లభించిందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరు దశాబ్దాల పాటు పేదరిక నిర్మూలన నెరవేరని హామీగానే మిగిలిపోయిందని సీతారామన్ తెలిపారు. 2010ల ప్రారంభంలోనూ భారత్‌ను పారిశుద్ధ్యం, పౌష్టికాహారం, గ్యాస్ సిలిండర్లు, బ్యాంకింగ్ సౌకర్యాలు లేని పేద దేశంగానే ప్రపంచం చూసిందని పేర్కొన్నారు. అప్పట్లో కేవలం డబ్బులు పంచిపెడితేనే పేదరికం పోతుందనే పాత పద్ధతులను అనుసరించారని విమర్శించారు. పదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'అంత్యోదయ' విధానాన్ని ఎంచుకుందని నిర్మల వివరించారు. వరుసలో నిల్చున్న చివరి వ్యక్తికి సంక్షేమం అందాలనే లక్ష్యంతో పనిచేశామని చెప్పారు. పేదరిక నిర్మూలనకు మాయాదండాలు ఏవీ ఉండవని, లబ్ధిదారులకు పథకాలు చేరేలా సాంకేతికతను జోడించి పీఎం మోదీ స్వయంగా ప్రతి అంశాన్ని పర్యవేక్షించారని తెలిపారు. కరోనా సమయంలో తండ్రిని కోల్పోయి మూతపడ్డ ప్రింటింగ్ ప్రెస్‌ను ముద్రా లోన్ సాయంతో తిరిగి తెరిచి, నేడు ఎనిమిది మందికి ఉపాధి కల్పిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన సుస్మిత ఘరాయ్ విజయాన్ని ఆమె ప్రస్తావించారు. అలాగే నాగాలాండ్‌లోని మారుమూల ప్రాంతంలో చిరుధాన్యాల ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న 'లఖ్‌పతీ దీదీ' ఎస్తేర్ ఆత్మవిశ్వాసాన్ని గుర్తుచేసుకుంటూ, వారు 'కోటీశ్వరులైన దీదీలు'గా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలంటే పేదరికం నుంచి బయటపడిన వారు మళ్లీ వెనక్కి జారకుండా ఆర్థిక రక్షణ, మార్కెట్, డిజిటల్ వ్యవస్థలను అనుసంధానించాలని స్పష్టం చేశారు.

మానవాళికి ప్రేమ, సేవలను నేర్పిన మహనీయుడు సత్యసాయి: చంద్రబాబు

అమరావతి: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సత్యసాయి బాబా సమాజానికి అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. సత్యసాయి బాబా జీవితం, ఆయన అందించిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం చంద్రబాబు, "భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారు అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సమాజ సేవను స్మరించుకుందాం. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే దివ్య సందేశంతో మానవాళికి ప్రేమ, సేవ, మానవతా విలువలను నేర్పిన మహనీయులు శ్రీ సత్యసాయి బాబా. నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని చాటారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలపై సత్యసాయి బోధనలు ఎప్పటికీ ఆచరణీయం. విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో వారు అందించిన సేవలు చిరస్మరణీయం. సత్యసాయి చూపిన సేవామార్గాన్ని అనుసరిద్దాం" అని పేర్కొన్నారు.ఃఃః

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

ఘనంగా డిలైట్ అంబిషన్స్ స్కూల్ అండ్ డే కేర్ 10వ వార్షికోత్సవ వేడుకలు

'నవరస టు డెసీనియం' థీమ్‌తో చిన్నారుల అద్భుత ప్రదర్శనలు..

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : డిలైట్ అంబిషన్స్ స్కూల్ అండ్ డే కేర్ ఆధ్వర్యంలో బేగంపేట, ఖైరతాబాద్ శాఖల సంయుక్త నిర్వహణలో 10వ వార్షికోత్సవ వేడుకలు 'నవరస టు డెసీనియం' పేరుతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమలోని ప్రతిభను, సృజనాత్మకతను అద్భుతమైన ప్రదర్శనల ద్వారా ఆవిష్కరించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. భారతీయ సంస్కృతిలోని తొమ్మిది నవరసాలను ప్రతిబింబించేలా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలు, హావభావాలు, కళాత్మక అభినయంతో అలరించారు. ప్రతి రసంలోని భావోద్వేగాలను తమదైన శైలిలో ప్రదర్శిస్తూ అబ్బురపరిచారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత ఈ వేడుకల ద్వారా స్పష్టంగా ప్రతిబింబించాయి.రంగురంగుల వేదిక అలంకరణలు, ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు, చిన్నారుల ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ పిల్లలు వేదికపై ప్రదర్శించిన ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో చప్పట్ల ద్వారా ప్రోత్సహించారు.విద్యతో పాటు విలువలు, కళలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆనందంతో కూడిన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా డిలైట్ అంబిషన్స్ స్కూల్ అండ్ డే కేర్ ముందుకు సాగుతోందని ఈ వార్షికోత్సవం చాటిచెప్పింది. పదేళ్ల ప్రస్థానంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ ప్రయాణంలో ఈ వేడుక ఒక మైలురాయిగా నిలిచింది."నవరస టు డెసీనియం' కేవలం వార్షికోత్సవ వేడుక మాత్రమే కాకుండా చిన్నారుల కళాత్మక ప్రతిభ, భావోద్వేగాలు, సృజనాత్మకత, ఆనందం కలగలిసిన అద్భుతమైన కళా సంబరంగా నిలిచింది.

రాములు మృతి..పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్.





లోకల్ గైడ్ నవంబర్ 23. మహబూబాబాద్.: మహబూబాబాద్ జిల్లా గ్రామం అర్పణపల్లి కేసముద్రం మండలం వేం నరేందర్ రెడ్డి అభిమాని గంధ ం రి రాములు మృతి..పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్. రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మిగౌడ్,సర్పంచ్ చీర వెంకటమ్మ వీరాస్వామి, స్థానిక నాయకులు కేసముద్రం: కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన వేం నరేందర్ రెడ్డి అభిమాని గంధసిరి రాములు గౌడ్ మృతి చెందిన విషయం గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గ్రామానికి చేరుకొని స్థానికి సర్పంచ్ చీర వెంకటమ్మవీరాస్వామి మరియు స్థానిక నాయకులతో కలిసి గంధసిరి రాములు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు..ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులు ఐన నలుగురు కూతుళ్లు బుర్ర సులోచన, తండ సుజాత, తొండల నిరోజ, మొగలగొని సుకన్య లను కలిసి వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఇంతకుముందు తల్లిని,ఇప్పుడు తండ్రిని కోల్పో యిన నలుగురు కూతుళ్ళకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.. ఈ సందర్భంగా ఇటీవల రోడ్ ప్రమాదం లో మరణించిన తగురు సందీప్ ముదిరాజ్ ఇంటికి వెళ్లి తల్లితండ్రులను కూడా పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పి,ఎలాంటి కష్టం వచ్చిన,ఎలాంటి అవసరాలు ఉన్న స్థానిక నాయకులతో మా ద్రుష్టి కి తీసుకురావాలని,మీకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ,నాయకులు అండగా ఉంటారని వారిని ఓదార్చారు.. ఈ కార్యక్రమంలో బుర్ర ప్రభాకర్, బుర్ర సుధాకర్, ఉపసర్పంచ్ కంచ రాధిక,మోడెం రాజు గౌడ్,శ్రీనివాస్, గంధసిరి వెంకన్న, గంధసిరి వెంకటాద్రి, గంధం సంతోష్ కుమార్, చీర కిష్టయ్య, చీర బుచ్చిరం, గంధసిరి యాదగిరి, బబ్బురు ఉప్పలయ్య, సింగని మల్లేష్, గంధసిరి యాకంభ్రం, గంధం శ్రీనివాస్, మారగాని యాకన్న, గంధసిరి యాకన్న, కంచ అనిల్, బబ్బురు సతీష్, గంధం భరత్, శ్రీనాథ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

రాజోలులో ఘనంగా తొలిముద్దు, అక్షరాభ్యాసం, ప్రారంభోత్సవంలో.

.సర్పంచ్ బానోత్ మంగమ్మదేవేందర్,





లోకల్ గైడ్ నవంబర్ 23, కురవి : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ 1, 2, 3 కేంద్రాల్లో 'తొలి ముద్ద' కార్యక్రమం, అక్షరాభ్యాసం, అంగన్‌వాడీ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే యూపీఎస్ హైస్కూల్‌ను తనిఖీ చేయడం జరిగింది. రాజోలు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రం - 1, 2, 3 లో తొలిముద్దు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించారు. మెనూ ప్రకారం ఉప్మా, గుడ్డు అందించి పిల్లలకు తొలిముద్ద పెట్టారు. పిల్లలు సంతోషంగా తిన్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపం తగ్గించడం, ఆకలితో పిల్లలు ఉండకుండా చూడటమే తొలిముద్ద పథకం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.అలాగే చిన్నారులకు పలకపై అక్షరాలు రాయడం నేర్పించారు. చదువుతో పాటు పరిశుభ్రత, మంచి అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసాన్ని ఘనంగా ప్రారంభించారు.ముందుగా యూపీఎస్ హైస్కూల్‌ను సర్పంచ్ తదితరులు తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదుల పరిశుభ్రతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాజోలు సర్పంచ్ బానోత్ మంగమ్మ దేవేందర్, ఉప సర్పంచ్ కుక్కు శీను, వార్డు సభ్యులు దిలీప్, పంచాయతీ కార్యదర్శి నల్ల ముఖేష్, అంగన్‌వాడీ టీచర్లు కోల రజిత, కుక్కు రామానుజమ్మ, ఇ. వెంకటమ్మ, ఆయాలు ఉపేంద్ర, సోమమ్మ, శశిరేఖ, రాజోలు గ్రామ సీనియర్ నాయకులు తక్కెళ్ళపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వేదికపై శాస్త్రీయ కళల సందడి

పానగల్ ఆలయంలో సంగీత, నృత్య విభావరి.

ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్

శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలోని చారిత్రక పానగల్ ఛాయా సోమేశ్వరాలయ ప్రాంగణంలో శ్రీ వాగ్దేవి కళా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో సంగీత కచేరి, హరికథ, కూచిపూడి నృత్య ప్రదర్శనలు కనులపండువగా నిర్వహించారు.శాస్త్రీయ కళలు, ఆధ్యాత్మికత మేళవించిన ఈ సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కే. సాయి వల్లి నిఖిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హరికథా గానం, శాస్త్రీయ సంగీత గీతాలు, వివిధ నృత్య రూపకాలు ఆద్యంతం అలరించాయి.గిరిజి సుతునకు నృత్యంతో ప్రారంభమైన ప్రదర్శనలు శ్రీ గణనాథ, శక్తి సహిత గణపతి గీతాలు, భో శంభో, జయ జయ దుర్గే నృత్యాలతో ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అద్భుతమైన శాస్త్రీయ కళ కూచిపూడి నృత్యమని పేర్కొన్నారు.నాట్యం అనేది కేవలం అడుగుల కలయిక కాదని, భావాలను పలికించే గొప్ప భాష అని అన్నారు.అభినయం, లయ, తాళం, సంగీతం కలగలిసిన కళా సౌందర్యమే కూచిపూడి అని పేర్కొన్నారు. భావితరాలకు భారతీయ కళలను అందించేందుకు దేవాలయాల వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నా. రు.చిన్నారుల్లో కళాభిరుచిని పెంపొందిస్తూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను వెలికితీస్తున్న శ్రీ వాగ్దేవి కళా సమితి నిర్వాహకులు, గురువుల కృషిని మేయర్ ప్రత్యేకంగా అభినందించారు.అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కే. సాయి వల్లి నిఖితకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మన సంప్రదాయ కళలను కాపాడటంతో పాటు యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి కళా సమితి అధ్యక్షుడు ఎన్. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆర్. రవిచందర్, కార్యదర్శి ఎన్. ఆండాళ్, జాయింట్ సెక్రటరీ ఎ. ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ ఎ. సుధారాణి, సభ్యులు ఆర్. కిరణ్, డి. అనిల్, ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ, కార్పొరేటర్ పెరికె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి రెవెన్యూ శాఖకు కొత్త అధికారి..

డిప్యూటీ తహసీల్దార్‌గా అజ్మీరా లక్ష్మణ్

బోనకల్ నుంచి బదిలీపై వచ్చి బాధ్యతల స్వీకరణ..

శాలువాలతో సన్మానించిన వివిధ శాఖల అధికారులు



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్) : ఖమ్మం జిల్లా సింగరేణి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా అజ్మీరా లక్ష్మణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా బోనకల్ మండలం నుంచి సింగరేణి మండలానికి బదిలీపై వచ్చిన ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మల్లెల రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా లక్ష్మణ్‌కు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

కమలాపురం రైతులకు అండగా న్యూ డెమోక్రసీ..

ఎకరాకు రూ.20 లక్షలు ఇవ్వాలి!

45 మంది రైతుల పంట చేతికొచ్చే వరకు కాలువ పనులు నిలిపివేయాలి..

ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్): సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న కమలాపురం రైతులకు ప్రభుత్వం, అధికారులు న్యాయం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున న్యాయమైన పరిహారం చెల్లించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు చేతికొచ్చే వరకు కాంట్రాక్టర్ పనులు నిలిపివేయాలని కోరారు. సోమవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌కు రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం 2021లో కమలాపురం గ్రామానికి చెందిన 45 మంది రైతుల నుంచి 54 ఎకరాల భూమిని అధికారులు సేకరించారని తెలిపారు. అప్పట్లో ఎకరాకు రూ.10.50 లక్షల చొప్పున పరిహారం నిర్ణయించినప్పటికీ, పరిహారం ఆలస్యంగా అందడంతో రైతులు తమ భూముల్లో వ్యవసాయ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు 2న పరిహారం అందినప్పటికీ, అప్పటికే రైతులు తమ భూముల్లో వరి, పత్తి తదితర పంటలను సాగు చేశారని, ప్రస్తుతం అవి చేతికొచ్చే దశలో ఉన్నాయని వివరించారు. ఈ సమయంలో కాంట్రాక్టర్ పనులు చేపడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల పంటలు కోతకు వచ్చే వరకు పనులు నిలిపివేసి రైతులకు తగిన సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా 2026 నాటి భూముల విలువను పరిగణనలోకి తీసుకొని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కమలాపురం రైతులకు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

పేదల ఇంటి కలకు పెద్దపీట..

భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్ ప్రత్యేక చొరవ!

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..

లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి భూమిపూజ

కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్): ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం భాగ్యనగర్ తండాలోని 6వ వార్డుకు చెందిన దారావత్ కాంతి--నంద దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ బానోత్ హీరాలాల్ భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తానని సర్పంచ్ హీరాలాల్ తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తేజావత్ భూలి, గుగులోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూములిచ్చిన రైతులకు పరిహారం ఏదీ విశ్వనాథపల్లిలో అన్నదాతల ఆవేదన

బుగ్గవాగు ప్రాజెక్టు గ్రామసభలో సమస్యలపై గళమెత్తిన రైతులు..

భూముల విస్తీర్ణం సరిచేసి రైతుబంధు బకాయిలు చెల్లించాలని డిమాండ్



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్): బుగ్గవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని విశ్వనాథపల్లి గ్రామ రైతులు అధికారులను కోరారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో రైతులకు అన్యాయం జరగకుండా, భూసేకరణలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలని గ్రామసభలో అన్నదాతలు తమ గళాన్ని వినిపించారు. సోమవారం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుగ్గవాగు ప్రాజెక్టుకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణం, కాలువలు, పైపులైన్ల మార్గం, భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులు రైతులకు వివరించారు. అనంతరం రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 2018లో నిర్వహించిన భూసేకరణ సర్వే సమయంలో కొంతమంది రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల్లో భూమి విస్తీర్ణాన్ని తగ్గించినప్పటికీ, ఇప్పటివరకు అందుకు సంబంధించిన పరిహారం చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తగ్గించిన భూమి విస్తీర్ణాన్ని తిరిగి పాస్ పుస్తకాల్లో నమోదు చేయాలని, అప్పటి నుంచి నిలిచిపోయిన రైతుబంధు బకాయిలను విడుదల చేయాలని కోరారు. అలాగే రైతుల భూముల్లో మట్టి తవ్వి కరకట్టలు నిర్మించినప్పటికీ నష్టపరిహారం అందలేదని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూముల వివరాలను పారదర్శకంగా నిర్ధారించి, నష్టపరిహారం అందించిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలని కోరారు.ప్రాజెక్టుల నిర్మాణం అభివృద్ధికి దోహదపడాలని, అదే సమయంలో రైతుల జీవనాధారమైన భూములకు నష్టం కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామసభలో కారేపల్లి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మ, ఇరిగేషన్ ఏఈ నాగయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అలీ అక్బర్, విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ఘనంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని రమావత్ రవీంద్ర కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రవీంద్ర కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రమావత్ రవీంద్ర కుమార్ గారు బీఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్రను అభినందించారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్సీ కోటి రెడ్డి,మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా ప్రవీణ్ రెడ్డి, కాడరి అంజయ్య, బొడ్డు గోపాల్ గౌడ్,తదితరులు పాల్గొని రవీంద్ర కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ప్రవీణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.నిండు ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని నాయకులు అభినందనలు తెలియజేశారు నల్లగొండ నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా,.. నాయకులు.. నర్రా నిర్మల కందుల లక్ష్మయ్య, వజ్జ శ్రీనివాస్, అంబటి ప్రణీత్ కోట్ల అశోక్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండెళ్లి

కౌసల్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాజీ జడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి తల్లి నన్నూరి కౌసల్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ జడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కౌసల్య మృతి వారి కుటుంబానికి తీరం లోటు అని సిపిఎం సీనియర్ నాయకులు అంజి రెడ్డి సతీమణి రమణారెడ్డి తల్లి కౌసల్య పార్టీలో శాఖలో సభ్యులుగా పని చేశారని అన్నారు. గ్రామంలో పార్టీ విస్తరణలో పార్టీ మీటింగ్లో వచ్చిన వారిని మర్యాదగా పలకరించి పార్టీ గురించి అడిగి తెలుసుకునే వారని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సయ్యద్ హశం మండల కార్యదర్శి మన్నెం బిక్షం నాయకులు నారాయణ రెడ్డి లక్ష్మప్రాక రాజు తుమ్మల పద్మ గండమళ్ళ రాములు భీమగాని గణేష్ దోంగరి వెంకన్న నలపారాజు సైదులు పోకల శశిధర్ మాలి భార్గవి అశోక్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి మైల సైదులు శంకర్ శంకరచారి బ్రహ్మ చారి పాల్గొన్నారు.

ఐలు నల్లగొండ 12వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 12వ నల్లగొండ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఐలు జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ సతీష్ కుమార్ బి అశోక్ కుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ బార్ అసోసియేషన్ హాల్లో ఐలు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 28న నల్లగొండలోని యూటీఎఫ్ భవన్లో నిర్వహించే ఐలు జిల్లా మహాసభలను న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ పటేల్ హాజరవుతున్నారని అన్నారు. ఐలు యూనియన్ న్యాయవాదుల హక్కుల కోసం సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నిత్యం పోరాడుతున్న సంఘమని అన్నారు ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని కావున సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు న్యాయ శాఖ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుచున్నామని అన్నారు .ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎన్.వి రాఘవరావు, లెనిన్ బాబు, జి జవహర్లాల్, నాగిరెడ్డి ఎస్ ఆర్ ఠాగూర్, జి లింగయ్య, టి కిషోర్ ,డి స్వామినాథ్ ,అప్రోజ్, భీమగాని గణేష్ శ్రీకాంత్, శంకర్ బాబు ,వంశీకృష్ణ, రవీందర్రావు,బి.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 5న డీఎస్ఎంఎం జాతీయ

మహాసభల ఆహ్వాన సంఘ సమావేశాన్ని జయప్రదం చేయండి.

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ మహాసభలు వచ్చే ఫిబ్రవరి నెలలో హైదరాబాద్లో నిర్వహించనున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. ఈ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం డిసెంబర్ 5న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం మిర్యాలగూడలోని జై భీమ్ ఫౌండేషన్ కార్యాలయంలో కోడి రెక్క మల్లన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు జాతీయ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభల్లో దళితుల సంక్షేమం, దళితులపై జరుగుతున్న దాడులు, కులవివక్ష, వివక్షతకు సంబంధించిన వివిధ రూపాలు, దళితుల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలిపారు. దళితుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.దళితుల సమస్యలు, హక్కులు, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డిసెంబర్ 5న జరిగే ఆహ్వాన సంఘ సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి కన్వీనర్గా కోడి రెక్క మల్లన్న, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడిగా దున్న అచ్చాలు, ప్రధాన కార్యదర్శిగా దైదా దేవయ్య, ఉపాధ్యక్షుడిగా బొల్లంపల్లి పాపారావు, సహాయ కార్యదర్శిగా బొంగరాల వెంకటయ్య, కోశాధికారిగా బోయిల్ల వినయ్తో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరశురాములు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లన్న, దైదా దేవయ్య, బొల్లంపల్లి పాపారావు, దున్న అచ్చాలు, బొంగరాల వెంకన్న, బోయిల్ల వినయ్, బొల్లంపల్లి రవి, కోడి రెక్క రాము తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పాల్గొన్న కౌన్సిలర్ కాకర్ల,రవి యాదవ్



నారాయణపేట నవంబర్ 23: నారాయణపేట పట్టణంలోని 3,4,18 వార్డులో సోమవారం అధికారులు స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు.వార్డు కౌన్సిలర్ లు కాకర్ల నారాయణమ్మ భీమయ్య,గొల్ల రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా రేషన్ షాప్ నెంబర్ 35 లో మొత్తం 640 స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ,రవి కుమార్ మాట్లాడుతు స్మార్ట్ రేషన్ కార్డులు పదిలంగా ఉంటాయని ఈ కార్డు అన్ని ప్రభుత్వ పథకాలకు ఉపయోగ పడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.పి అశోక్,డీలర్ సర్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా కే కుటుంబ భీమా



నారాయణపేట నవంబర్ 23: ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం ఉద్దేశమని నారాయణపేట మండలం. బోయిన్ పల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ,కార్యదర్శి ఆంజనేయులు అన్నారు.సోమవారం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ భీమా జీవిత పథకాన్ని ప్రారంభించారు.ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కుటుంబ భీమా పథకంపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్ నాయక్ గోపాల్ నాయక్. రవి నాయక్. శ్రవణ్ నాయక్. గోవిందు నాయక్. వెంకట్ నాయక్ రాజు నాయక్. హరిచందర్ భాస్కర్ నాయక్. కేమ్యా నాయక్. పిత్య నాయక్ లక్ష్మణ్ గణేష్ కల్యా నాయక్ . రాందాస్ నాయక్. కృష్ణ నాయక్. ఛత్రియనాయక్ నందు లోక్య నాయక్.తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి రెండు జీవిత ఖైదులు, మరో ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష రూ.15 వేల జరిమాన.

నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : హత్య కేసులో నిందితుడికి రెండు జీవిత ఖైదులతో పాటు మరో ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నిందితుడికి మొత్తం రూ.15 వేల జరిమానా కూడా విధించినట్లు వెల్లడించారు.నల్లగొండ జిల్లా హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 సంవత్సరంలో అనుముల గ్రామానికి చెందిన యనక ప్రభాకర్ (34)ను, అదే గ్రామానికి చెందిన టేకి సురేష్ (32) డబ్బుల లావాదేవీలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో 24-09-2020న హాలియా ఎన్ఎస్పీ ఎడమ కాలువ రివులెట్ బ్రిడ్జి సమీపంలో సుత్తితో తలపై కొట్టి హత్య చేశాడు. ఈ ఘటనపై హాలియా పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 202/2020 ఐపీసీ సెక్షన్ 302, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలోని సెక్షన్ 3(2)(జ), దివ్యాంగుల హక్కుల చట్టం-2016లోని సెక్షన్ 92(ఖ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో పోలీసు అధికారులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, నిందితుడిపై నేరం రుజువు చేసేందుకు అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించారు.ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతమైన వాదనలు వినిపించడంతో నిందితుడిపై నేరం నిరూపితమై నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం, రెండవ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి 23-11-2026న న్యాయస్థానం శిక్ష విధించింది .ఈ కేసుల్లో ఐపీసీ సెక్షన్ 302 కింద నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సెక్షన్ 3(2)(జ) కింద మరో జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష విధించారు.దివ్యాంగుల హక్కుల చట్టం-2016లోని సెక్షన్ 92(ఖ) కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.ఈ మూడు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మొత్తం రూ.15,000 జరిమానా విధించింది.ఈ కేసులో నిందితుడికి న్యాయస్థానం ద్వారా శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, నేరాన్ని నిరూపించే పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించిన అప్పటి దర్యాప్తు అధికారులు ఎస్ఐ జె. శివకుమార్, సీఐ పి. వీర రాఘవులు, మిర్యాలగూడ ఎస్డీపీఓ వై. వెంకటేశ్వర్ రావు,ప్రస్తుత మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి, హాలియా సీఐ రాఘవరావు,డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్,ఎస్.ఐ సాయి ప్రశాంత్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్-గ్రేడ్-1 ఎస్. శోభారాణి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. పద్మయ్య, లైజన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ ల కృషిని ఎస్పీ అభినందించారు.

చిట్యాల వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డికి పోలీసుల అడ్డగింత.

గంటకు పైగా నిలిపివేత.. పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం

"హైదరాబాద్ వెళ్లడానికి వీసా కావాలా?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపాటు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్రెడ్డిని చిట్యాల వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్లో నిర్వహిస్తున్న సమావేశానికి హాజరయ్యేందుకు నల్లగొండ నుంచి హైదరాబాద్కు బయలుదేరిన ఆయనను పోలీసులు మార్గమధ్యంలోనే నిలిపివేశారు. దీంతో పోలీసుల వ్యవహారశైలిపై కంచర్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తనను హైదరాబాద్ వెళ్లకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను నిలదీసిన కంచర్ల.. హైదరాబాద్ వెళ్లడానికి వీసా ఏమైనా తీసుకోవాలా? ఇదేం ప్రజాస్వామ్యం? ఇదేం ప్రభుత్వమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు.ఈ సందర్భంగా తెలంగాణకు జరుగుతున్న జల అన్యాయంపై కంచర్ల భూపాల్రెడ్డి తీవ్రంగా స్పందించారు. మమ్మల్ని అడ్డుకోవడం కాదు.. చేతనైతే నాగార్జునసాగర్, శ్రీశైలం జలాల ద్వారా ఆంధ్రప్రదేశ్కు జరుగుతున్న అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.శ్రీశైలం నుంచి కుప్పం వరకు నీటిని తరలించారని, ఇప్పుడు నాగార్జునసాగర్ వద్ద తాగునీటి అవసరాల పేరుతో మరో జలదోపిడీకి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సాగర్ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం మాదిరిగానే నాగార్జునసాగర్ జలాలను కూడా తరలిస్తే హైదరాబాద్తో పాటు నల్లగొండ, మహబూబ్నగర్ జిల్లాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.సాగర్ వద్ద ఏడాది కాలంగా జరుగుతున్న నిర్మాణాలను ఇంటెలిజెన్స్ వర్గాలు ఎందుకు గుర్తించలేకపోయాయని ప్రశ్నించారు. తనను ఇంటి నుంచి బయటకు వచ్చిన వెంటనే అడ్డుకునేందుకు నిఘా వర్గాలు పనిచేస్తున్నప్పుడు, తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన జల సమస్యలను ఎందుకు గుర్తించలేకపోయాయని నిలదీశారు. ఈ వ్యవహారం ప్రభుత్వానికి తెలిసి కూడా పట్టించుకోవడం లేదా అని ప్రశ్నించారు.ఏ నీటి కోసం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో.. మళ్లీ అదే నీటి విషయంలో అన్యాయం జరుగుతోందని కంచర్ల ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ మేధావులు, విజ్ఞులు, యువత, రైతులు ఏకమై రాష్ట్రానికి జరుగుతున్న జల అన్యాయాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.కాగా, కంచర్ల భూపాల్రెడ్డిని పోలీసులు గంటకు పైగా చిట్యాల వద్ద నిలిపివేయడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. ఆయనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కార్యకర్తలు, నాయకులు తరలివస్తుండటంతో పోలీసులు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చివరకు ఉన్నతాధికారుల సూచనల మేరకు కంచర్ల ప్రయాణిస్తున్న వాహనానికి అనుమతి ఇవ్వడంతో ఆయన హైదరాబాద్కు బయలుదేరారు.



కార్మిక హక్కులు రక్షించాలని అంబేద్కర్ కు వినతి.

లేబర్ కోడ్ల రద్దుకై చలో ఢిల్లీ---- సిఐటియు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించాలని లేబర్ కోడ్ల రద్దుకై డిసెంబర్ 1 నుండి 3 వరకు చలో పార్లమెంట్ ఢిల్లీ ధర్నా జయప్రదం చేయాలని లిసిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు.సోమవారం రాష్ట్ర మిటీ పిలుపుమేరకు కార్మిక హక్కులు రక్షించాలని డిఈఓ ఆఫీస్ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మికులను బానిసలుగా చేసిందని ఆరోపించారు. కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 42000 కనీస పెన్షన్ పెంపు స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిసెంబర్ 1 నుండి 3 వరకు చలో ఢిల్లీ పార్లమెంటుకు వెళ్దాం అనే నినాదంతో వేలాదిమంది చలో ఢిల్లీకి తరలిరావాలని కోరారు. మోడీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చి కనీస వేతనాన్ని మరింత దిగజార్చిందని ఆరోపించారు. 8 గంటల పని విధానానికి మంగళం పాడిందని, ఉద్యోగ భద్రత కలరాసింది. సమ్మె చేయకుండా ఆటంకాలు విధించిందని అన్నారు. కోట్లాదిమంది కార్మికులకు కార్మిక చట్టాల పరిధిలోకి రాకుండా వెలుపలికి నెట్టిందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక హక్కులు సమస్యలు పరిష్కరించడంలో బిజెపి అడుగుజాడల్లో నడుస్తుందని, కార్మిక లేబర్ కోడ్ లు వ్యతిరేకించకుండా వారికి రూల్స్ రూపొందించి అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ , స్కీం వర్కర్స్ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్స్, బీడీ ,ట్రాన్స్పోర్ట్, భవనిర్మానం, హమాలి ,ఆర్టీసీ సింగరేణి విద్యుత్తు వంటి రంగాల వారికి జీతాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా అతీగతీలేదని ఆరోపించారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1 నుండి 3 వరకు చలో ఢిల్లీ కి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్ పెరిక కృష్ణ మునుగ వెంకన్న, మండల నాయకులు కొత్త అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం



నారాయణపేట నవంబర్ 23: ప్రజా సంక్షేమమే ల క్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుట్టింద ని మున్సిపల్ కౌన్సిలర్ సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ సలీం లు అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏడు, ఎనిమిదవ వార్డులో ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని వారు ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందు లకు గురికాకుండా ఈ పథకం అండగా నిలుస్తుం దని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకా అమ లు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోంద న్నారు. నారాయణపేట నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రహమాన్,సౌమ్య ఆర్పీ లు పుష్ప, జ్యోతి, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ మంటప నిర్మాణా నికి 11 వేల విరాళం



నారాయణపేట నవంబర్ 23 : మాగనూర్ మండ లంలోని శివాలయ మండ పం నిర్మాణ పనులకు మాజీ ఉపసర్పంచ్ సుధ ఆంజనేయులురూ.11,116 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యా త్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. శివాలయ మండపం నిర్మాణానికి విరాళం అందించిన సుధ ఆంజనేయులును గ్రామ స్థులు అభినందించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండెళ్లి

నేడు ఔదుంబరీశ్వర ఆల యంలో కార్తీక పూర్ణిమ వేడుకలు



నారాయణపేట నవంబర్ 23: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ లోకపల్లి లక్ష్మమ్మ సంస్థాన కాలంలో ప్రకృతి శోభలో వెలసిన శ్రీ ఔదుంబరీశ్వర ఆలయంలో కార్తీక పూర్ణిమ సందర్భంగా ఈ నెల 24 న వేడుకలు ఘనంగా నిర్వహించ నున్నారు.అందుకు గాను ఆలయాన్ని విశేష అలంకరణ చేశారు.ఉదయం శివునికి గంగాభిషేకం,పంచామృతాభిషేకం,అనంతరం మహ రుద్రాభిషేకం, బిల్వార్చన మహ మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 5 గంటల నుంచి కార్తీక దీపాలంకరణ దీపోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి: ఆర్డీవో శేఖర్ రెడ్డి

అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేసిన ఆర్డీవో దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 23 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప భక్తులకు సోమవారం అన్న ప్రసాద వితరణ చేసిన చౌటుప్పల్ ఆర్డీవో వెలమ శేఖర్ రెడ్డి సుజాత దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని దుర్వ్యసనాలకు దూరంగా ఉండేందుకు సంకల్ప బలాన్ని పెంచుకోవాలని అయ్యప్ప భక్తులను ఉద్దేశించి తెలిపారు. సాధారణంగా మానవుల మనస్సు అనేక కోరికలపై పరిగెడుతుందని, అంతరాత్మను సరైన మార్గంలో నడిపించుకునే శక్తిని అయ్యప్ప ఇస్తాడని, దాన్ని నిలబెట్టుకొని మానవునిగా అభివృద్ధిని చేసుకునే విధంగా అయ్యప్ప దీక్ష ఉంటుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్న దేవాలయ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, మాజీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, తాడూరి పరమేష్, బోరం రాజశేఖర్ రెడ్డి, పెద్దగోని రమేష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, గుత్తికొండ సుధీర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, పాశం కృష్ణ, సుక్క సుదర్శన్, మలిగే శ్రీను, ఉష్కాగుల నాగరాజు, బండమీది మల్లేష్, కేతరాజు మహేష్, బొద్దు రాజేందర్ రెడ్డి, పాలమాకుల అశోక్, బాలగోని మల్లేష్ గౌడ్, బొబ్బిళ్ళ సామ్రాట్, ఇమ్మడి ఈశ్వర్, ఓర్సు రాజు, బాలగోని రామ లక్ష్మణ్, చిన్ని కృష్ణ, సంపత్, బోరం దయాకర్ రెడ్డి, బోరం శేఖర్ రెడ్డి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా కుసుమకు సర్పంచ్ మోతి వీరస్వామి ఘన నివాళి

దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు పరామర్శ



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్) : రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతరం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా ఈసం కుసుమ గత వారం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. సోమవారం నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమానికి రేగులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ వీసం మోతి వీరస్వామి హాజరై కుసుమ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుసుమ మృతి పట్ల సర్పంచ్ మోతి వీరస్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడ్డగోడ ఐలయ్య, ఈసం బాలకృష్ణ, ఇరప్ప చంద్రశేఖర్, కోరం శ్రీను, ఈసం భాస్కర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దేవేంద్ర, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొని కుసుమకు ఘనంగా నివాళులర్పించారు.

మాదాపూర్‌లో కూల్చివేసిన పశు వైద్యశాల భవన స్థలానికి ప్రహరీ నిర్మించాలి

ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ హైటెక్ సిటీ డివిజన్ పరిధిలోని మాదాపూర్ గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక పశు వైద్యశాల భవనాన్ని కూల్చివేసిన నేపథ్యంలో ఆ స్థలానికి వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో సర్కిల్-50 మాదాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాదాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 87లో ప్రధాన రహదారిని ఆనుకుని 1991లో అప్పటి ప్రభుత్వం ప్రాథమిక పశు వైద్యశాల భవనాన్ని నిర్మించిందని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కొంత స్థలాన్ని విజయ డైరీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వానికి సంబంధించిన పశు వైద్యశాల భవనాన్ని వారం రోజుల క్రితం కూల్చివేయడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, భవనం కూల్చివేసిన స్థలంలో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ప్రజలకు, పశుపోషకులకు ఉపయోగపడే పశు వైద్యశాల స్థలాన్ని పరిరక్షించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, అంజయ్య నగర్ డివిజన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు డాక్టర్ సుదర్శన్, కొండాపూర్ డివిజన్ ముఖ్య నాయకులు మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కాదు.. అభివృద్ధి పనులే శాశ్వతం

విద్య, వైద్యం, క్రీడలకు పెద్దపీట

మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట నవంబర్ 23 : మక్తల్ ప్రాంత విద్యాభి వృద్ధికి మరో కీలక అడుగు పడింది. మక్తల్‌లోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద 9 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రాష్ట్ర క్రీడా, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మక్తల్‌ను విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.సాధారణంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణా నికి ప్రభుత్వం 6 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయి స్తుందని, అయితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆశీ స్సులతో ప్రత్యేక చొరవ తీసుకొని మక్తల్ డిగ్రీ కళాశాల కోసం 9 కోట్ల బడ్జెట్ తీసుకొచ్చానని తెలిపారు. గతంలో డిగ్రీ కళాశాల లేక ఎంతోమంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసిన పరిస్థితి ఉండేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా మక్తల్‌కు డిగ్రీ కళాశాల ఎందుకు రాలేదో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలోచించాలని ఆయన అన్నారు. గతంలో సరిపడా విద్యార్థులు లేరనే కారణం తో కళాశాలను రద్దు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం మక్తల్‌లో 540 మంది విద్యార్థులు డిగ్రీ చదువుతుండటం తనకు ఎంతోసంతోషాన్నిచ్చిందన్నారు.గతంలో మాదిరిగా కాకుండా భూమిపూజ చేసిన రోజే పనులు ప్రారంభించే అలవాటు తనదని, వచ్చే ఏడాది కార్తీక మాసంలో నూతన డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా త్వరలోనే మక్తల్‌కు పీజీ కళాశాలను కూడా తీసు కొస్తానని మంత్రి ప్రకటించా రు. మక్తల్‌లో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేస్తానని వెల్లడించారు.ఈ ప్రాంతం లో పుట్టి, ఇదే ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకా శం రావడం తన అదృష్ట మని పేర్కొన్న మంత్రి నియోజకవర్గంలో సుమారు 2 వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు. అయితే ఇన్నేళ్లపాటు ఈ ప్రాంతం వెనుకబడి ఉండటం బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతని, మక్తల్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే తన తపన అని మంత్రి స్పష్టం చేశారు.ఇప్పటికే వెటర్నరీ రీసెర్చ్ సెంటర్‌ను తీసుకొచ్చామని, మక్తల్‌కు న్యాయవాదులు వచ్చి కోర్టులో విధులు నిర్వహించే స్థాయిలో న్యాయవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని ఆయన తెలిపారు. వచ్చే నెలలో 150 పడకల ఆసుపత్రినిప్రారంభించుకోబోతున్నామని, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ కోనేరు, ఆలయ గోపురం, ఈద్గా వద్ద మసీదు అభివృద్ధి పనులు ఎలా జరిగాయో ప్రజలు గమనించాలని అన్నారు. సంగంబండ ప్రాజెక్టులో అదనంగా మరో టీఎంసీ నీటిని నిల్వ చేసేలా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుకను స్థానికంగానే వినియోగిస్తున్నామని, గతంలో మాదిరిగా మక్తల్ ప్రాంత ఇసుకను హైదరా బాద్‌కు తరలించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా, ప్రభుత్వ అభివృద్ధి పనులకే ఇసుకను వినియో గిస్తున్నామని చెప్పారు. మక్తల్‌లో అధునాతన సౌకర్యాలతో స్టేడియం నిర్మించాలన్నది తన సంకల్పమని, అయితే కొందరు కావాలనే అడ్డం కులు సృష్టిస్తున్నారన్నారు. మక్తల్‌ను ఒక స్టడీ హబ్‌గా, స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దు తానని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధి పనులే శాశ్వతం గా నిలిచిపోతాయని మంత్రి పేర్కొన్నారు. మన జీవితాలు మనం పుట్టిన ఊరితో ముడిపడి ఉంటాయని, మన ఊరును అభివృద్ధి చేసుకుంటే రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతాయ న్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరితో పాటు నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతు, కౌన్సిలర్ అల్లూరి పావని, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు.

కరీంనగర్ లో బిజెపి కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ నియ్యహించిన పాదయాత్ర విజవంతం

ఈ మహాపాదయాత్రలో కంటికి కనిపించినంత దూరం ప్రజలే కనిపిస్తున్నారు.
వారు అరాచకత్వాన్ని నమ్ముకున్నారు..
మేం ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నాం..
ఈ పాదయాత్రకు పెద్దసంఖ్యలో వచ్చిన కరీంనగర్ ప్రజలు అమ్మలు, యువతకు అభివాదం చేస్తున్నాను..
రాహుల్ ఓటు చోరీ అంటున్నాడు..
కానీ, ప్రజలు, ప్రజల ఓట్లు మా పక్షాన ఉన్నాయి..
కరీంనగర్‌లోని ప్రతి ఇంటికి అన్నదమ్ముడిలా, సొంత బిడ్డలా అండగా నిలిచిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు నితిన్ హృదయపూర్వక అభినందనలు.
కరీంనగర్ లో బీజేపీ పాదయాత్రలో ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభీ వ్యాఖ్యలు





కరీంనగర్ నవంబర్ 23 లోకల్ గైడ్ ప్రతినిధి : దేశంలో ప్రతిపక్షాలు దేశంలో అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, వారికి ఆ అరాచకమే మార్గమైతే, మాకు మాత్రం ప్రజలు, ప్రజాస్వామ్య ఆశీర్వాదం లభిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభీ స్పష్టం చేశారు. కరీంనగర్ లో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో నిర్వహించిన పాదయాత్ర చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో నితిన్ మాట్లాడారు. ఇటీవల విపక్షాలు తమ సర్వశక్తులూ ఒడ్డినా ఒక్క రామ్‌లీలా మైదానాన్ని కూడా నింప లేకపోయాయని, బీజేపీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా 200కు పైగా ప్రాంతాల్లో రామ్‌లీలా మైదానానికి పదిరెట్ల జనాన్ని సమీకరించి తమసత్తా చాటార నేడు ఎస్ఐఆర్ సర్ ప్రక్రియను అడ్డుపెట్టుకుని ఇండీ కూటమి నేతలు నానా యాగీ చేస్తున్నారు. మీరు రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకున్నారు.. కానీ.. రాజ్యాంగం మా మనస్సుల్లో, హృదయంలో ఉందిన్నారు. 3 కోట్ల మంది చనిపోయిన వారు ఓటరు లిస్టులో ఉండాలా? 6 కోట్లకు పైగా ఓటర్లు షిఫ్ట్ అయ్యారు.. వారికి రెండు చోట్ల ఓటు ఇవ్వాలా అన్నది ప్రజలు నిర్ణయించాలనీ కోరారు. 3 కోట్లు మంది.. 2002 ఓటరు లిస్టులో వారు ఎక్కడున్నారో చెప్పలేకపోయారని, వారి ఓట్లే తొలగించారన్నారు. ఈ 3 కోట్ల చొరబాటుదారులకు ఓటుహక్కు ఉండాలని కాంగ్రెస్, ఇండీ కూటమి అంటోందని, కాంగ్రెస్ ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించిందని, తమ కుటుంబం, పదవి కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు.రాహుల్ గాంధీ దేశంలో ఉన్నప్పుడు, విదేశాలకు వెళ్లినప్పుడు దేశాన్ని అవమానిస్తూనే ఉన్నారు.. రాహుల్ ఇండియన్ ఎకానమీ గురించి విమర్శిస్తున్నారని,అయితే భారత్ ఆర్థిక శక్తిని ప్రపంచం గుర్తిస్తోందన్న విషయాన్ని గుర్తెరుగడం లేదన్నారు. ఇండియా కూటమి నేతలకు ప్రజలతో కలిసి రోడ్లపైనే సమాధానం చెప్పాలని బీజేపీ, ఎన్డీఏ నిర్ణయించాయని, నేడు కరీంనగర్‌లో ఈ మహా పాదయాత్రకు ప్రజలు ప్రభంజనంలా తరలివచ్చి మాతో నిలబడ్డారని ధీమావ్యక్తం చేశారు. ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారని, రాహుల్ జీ, ప్రజల మద్దతు, అసలైన ఓట్లు మాకే దక్కాయి.. ఆ 'ఓట్ల చోరీ' రాజకీయం మీకే వదిలేస్తున్నామన్నారు. బండి సంజయ్ పనితీరును నేను గతంలోనూ చూశానని, ఆయన, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సమర్థ వంతమైన నాయకత్వం, కార్యకర్తల కృషి వల్లే నేడు ఈ జనసందోహం కనిపిస్తోంది. ప్రజాస్వామ్య గొంతుకను మీతో కలిసి బలంగా వినిపించడానికే తాము నేడు కరీంనగర్ గడ్డపైకి వచ్చామన్నారు.రాజ్యాంగం ప్రతులను చేతుల్లో పట్టుకుని తిరిగే వారికి ఒక్కటే చెబుతున్నా.. రాజ్యాంగం మీ చేతుల్లో ఉంటే, మా గుండెల్లో, మనసుల్లో ఉందన్నారు.మీరు కేవలం మాటల్లోనే రాజ్యాంగం అంటారు, కానీ మేము మనస్ఫూర్తిగా రాజ్యాంగాన్ని పూజిస్తాము, రాజ్యాంగ సంస్థలను గౌరవిస్తామని చెప్పారు.. నేడు కరీంనగర్ తెలంగాణ ప్రజల మధ్యకు 'రాహుల్ బాబా' అసలు నిజస్వరూపాన్ని బయటపెట్టడానికే వచ్చానని, 13 కోట్ల ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.. మరి అందులోని 3 కోట్ల మంది మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితాలోనే ఉండాలా.. లేదా తీసేయాలా అని ప్రశ్నించారు. తెలంగాణలో లక్షలాది మందితో సహా దేశవ్యాప్తంగా 6 కోట్లకు పైగా ప్రజలు వేరే ప్రాంతాలకు బదిలీ (షిఫ్ట్) అయ్యారని, అలాంటప్పుడు ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండాలా వద్దా అన్నది గుర్తించాలని కోరారు. ఇక మిగిలిన 3 కోట్ల ఓట్ల చిక్కుముడి ఏమిటి? 2003 ఓటర్ల జాబితాలో మీ పేర్లు ఎక్కడున్నాయని ఎన్నికల సంఘం అడిగితే వారి ఆచూకీ ఎవరికీ తెలియడం లేదన్నారు. ఆ 3 కోట్ల మంది చొరబాటుదారుల ఓట్ల కోసమే రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలు వకాల్తా పుచ్చుకుని ప్రయత్నిస్తున్నారని నితిన్ ఆరోపించారు. ఈ చొరబాటుదారులకు ఓటు హక్కు ఇవ్వాలా వద్దా అని కరీంనగర్ ప్రజలను అడుగుతున్నాని ఇవ్వకూడదంటే, అసలు ఓట్ల చోరీ చేయిస్తున్నది ఎవరు ప్రజలు గుర్తెరుగాలన్నారు. తమ స్వార్థం, కుటుంబం, కుర్చీ కాపాడుకోవడానికి దేశంలో ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ నేతలు నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఉంటే దేశ ప్రజలను, విదేశాలకు వెళ్తే భారతదేశ ప్రతిష్ఠను అవమానిస్తున్నారని, కాంగ్రెస్ హయాంలో అత్యంత బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితా (ఫ్రెజైల్ ఫైవ్)లో ఉన్న భారత్, నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. కాంగ్రెస్ నేతలకు దేశం లేదా కరీంనగర్ అభివృద్ధిపై చింత లేదని, కేవలం వారి సొంత, కుటుంబ, పార్టీ అభివృద్ధిపైనే ధ్యాస పెంచుకుంటున్నారన్నారు.. తెలంగాణలో 36 నెలల పాలన పూర్తికాకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 82 సార్లకు పైగా ఢిల్లీ దర్బార్‌కు వెళ్లి అధిష్ఠానానికి మోకరిల్లారిలుతున్నారన్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి గారూ.. మీరు తల్లిదండ్రులు, గురువుల ఆశీర్వాదం కంటే ఎక్కువగా ఢిల్లీ బాస్‌ల ఆశీర్వాదం కోసమే ప్రదక్షిణలు చేస్తున్నారని నితిన్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు, యువతకు కాకుండా కేవలం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలకు 'ఏటీఎం'లా పనిచేస్తున్నారని, కష్టపడి పనిచేసే తెలంగాణ పేద ప్రజల చెమట, శ్రమను దోచి ఢిల్లీ బాస్‌ల ఏటీఎంలను నింపే పనిలో రేవంత్ రెడ్డి నిమగ్నమయ్యారని,యువత, రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినందుకు రేవంత్ రెడ్డికి ఎలాంటి శిక్ష విధించాలో ప్రజలే నిర్ణయించాలన్నారు.ఒక అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించిన తెలంగాణ ప్రజలకు, అంతకంటే పెద్ద అవినీతి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అప్పుడు తెలియదని ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైంది.. రానున్న రోజుల్లో బీజేపీ కార్యకర్తలు ఈ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని, 2004 నుండి 2014 వరకు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలు నాడు యువతకు ఏం చేశారు? మహిళలకు ఏం గౌరవం ఇచ్చారో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయం.. బిజెపిని ఎన్నుకుంటారన్న పూర్తి విశ్వాసం నాకుందని,2004-14 వరకు అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ యువత కోసం, మహిళల కోసం ఏం చేసింది? అప్పుడు దేశంలో నిరాశా వాతావరణం ఉండేది.. అప్పుడు గుజరాత్ నుంచి ఓ వ్యక్తి రావడంతో దేశంలో నమ్మకం, ఆశలు చిగురించాయన్నారు. 2014లో నరేంద్ర మోదీకి ప్రజల ఆశీర్వాదం లభించిరని అందుకనే దేశ ప్రధాన సేవకుడు అయ్యారని కొనియాడారు.కాంగ్రెస్ కు ఎన్నికలు, అధికారమే తెలుసు.. సేవ అనేది తెల్వదు.. బిజెపికి ఎన్నికలు సేవ చేసే మార్గం.. పేదల కోసం అనేక పథకాలు మోదీ ప్రవేశపెట్టారని చెప్పారు.గతంలో ఢిల్లీ రూపాయి పంపిసతే 15 పైసలు పేదలకు అందేవని, ఇప్పుడు మోదీ ప్రభుత్వంలో రూపాయికి రూపాయి పేదలకే అందుతోందని, దీనిని కాంగ్రెస్ ర్జించుకోలేకపోతుందన్నారు. 2028, 2029 లో బిజెపికి తెలంగాణ ప్రజల ఆశీర్వాదం లభిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.మోదీ ఎక్కడికి వెళ్లరు.. 2029లో మోదీ మళ్లీ లాల్ ఖిలా నుంచి జాతీయ జెండా ఎగరేస్తారని, భారత యువత, కార్మికులు, మహిళలు, రైతులు మోదీ వెంట ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కాలంలో సరిహద్దును కాపాలా కాసే సైనికులకు స్వేచ్ఛ ఉండేది కాదు.. ఇప్పుడు ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో సరిహద్దు గ్రామాలను చివరి గ్రామాలుగా చూసేవారని, నేడు మోదీ పాలనలో అవి మొదటి గ్రామాలుగా అభివృద్ధిలో పరిఢవిల్లుతున్నాయన్నరు.కాంగ్రెస్ కాలంలోనూ రాహుల్ గాంధీ పుకార్లు వ్యాప్తి చేశారు.. రాహుల్ గాంధీ సర్ సహా అనేక అంశాలపై విష ప్రచారం చేస్తున్నారు.. దీనిని మన యువత తిప్పికొట్టాలి..మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ సాకారమవుతుంది.. తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి వచ్చి ఇక్కడి యువత ఆశలు నెరవేస్తుందన్నారు.మోదీ నేతృత్వంలో దేశం మరో సంకల్పం తీసుకుందని, అది నషా ముక్త్ భారత్.. దీనిని మనమంతా సాకారం అందించాలని కోరారు.

జయ జయహే తెలంగాణ గీతంతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని

ప్రపంచానికి చాటిన ప్రజాకవి అందెశ్రీ, అందెశ్రీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన కలాన్ని, గళాన్ని ఉద్యమ ఆయుధాలుగా మలిచి ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత ప్రజాకవి అందెశ్రీ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన అందెశ్రీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అందెశ్రీ అని పేర్కొన్నారు. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతం కేవలం ఒక పాట మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ గీతం ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, ప్రత్యేక రాష్ట్ర సాధన ఆకాంక్షను మరింత బలపరిచిందని తెలిపారు. తన సాహిత్యంతో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అందెశ్రీ, తన పాటల ద్వారా సామాజిక చైతన్యం, సమానత్వం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రజలకు చాటిచెప్పారని అన్నారు. ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిచ్చే సాహిత్య సంపదగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన అందించిన సాహిత్య సేవలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ సంస్కృతి, భాష, యాస, ఆత్మగౌరవ పరిరక్షణకు కృషి చేయాలని మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాకవి అందెశ్రీకి మరోసారి హృదయపూర్వక నివాళులు అర్పించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్లి

విజయవంతంగా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ -- 2026 జాతీయ స్థాయి కరాటే పోటీలు

విజేతలకు ట్రోఫీలు అందజేసిన జనసేన పార్టీ పబ్లిసిటీ సెక్రటరీ, సినీ నటుడు ఆర్కే సాగర్



కరీంనగర్ నవంబర్ 23 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ కరీంనగర్‌లోని పద్మనగర్, పొలాస శారద గార్డెన్స్‌లో ఛాంపియన్స్ కరాటే డో అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ -- 2026 ఆల్ ఇండియా జాతీయ స్థాయి కరాటే పోటీలు శని, ఆదివారాల్లో ఘనంగా, విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పబ్లిసిటీ సెక్రటరీ, ప్రముఖ సినీ నటుడు ఆర్కే సాగర్ హాజరై వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, కప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ముఖ్యంగా కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విభాగంలో 183 పాయింట్లతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది.150 పాయింట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానం,130 పాయింట్లతో మధ్యప్రదేశ్ రాష్ట్రం మూడో స్థానంలో సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కప్పులను అందుకున్నాయి. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా కరీంనగర్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు ప్రతి విద్యార్థికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే కరీంనగర్ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న, మధ్యప్రదేశ్‌కు చెందిన జయదేవ్ శర్మ, కరాటే సీనియర్ మాస్టర్లు లిలిఈ. శ్రీనివాస్, కే. వసంత్ కుమార్, గౌరవ రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, సాయికుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పెద్ది సందీప్, అనుదీప్, దేవేందర్ తదితరులు ఈ పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడంతో ఈ పోటీలు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు క్రీడాకారులు, కోచ్‌లు, మాస్టర్లు, సహకరించిన ప్రతి ఒక్కరికీ చీఫ్ ఆర్గనైజర్ ఆర్. ప్రసన్న కృష్ణకృతజ్ఞతలు తెలియజేశారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ నవంబర్ 23 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ పట్టణంలోని కోర్టు వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నవంబర్ 4వ ఆదివారం రోజున కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం, ప్రతి ఆదివారం అంబేద్కర్ ను తలుచుకోవడం చాలా స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ మొదటి ఆదివారం నుండి ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి నాలుగువ ఆదివారం రోజున ఎమ్మెల్యే గంగుల హాజరై పూలమాలవేశారని ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో అప్పటి కేంద్రమంత్రి శివశంకర్ ఈ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రజలు అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్నో ఉద్యమాలు నడిపిన చరిత్ర ఉందన్నారు. అటువంటి ప్రాధాన్యత గల విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు కట్టడం మానుకోవాలన్నారు. ప్రధానమంత్రి పార్టీ వాళ్లను, ముఖ్యమంత్రి పార్టీ వాళ్ళను, మాజీ ముఖ్యమంత్రి పార్టీ వాళ్ళ నాయకులకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యాంగ నిర్మాత యొక్క విగ్రహ ప్రతిష్టను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్, నాయకులు గజ్జల ఆనందరావు, సిగిరి శ్రీధర్, కొంపల్లి రవీందర్, శ్రీరాముల కిషన్, ఎర్ర రాంకుమార్, గాదం రవీందర్, పాటాకుల భూమయ్య, మాడెపు నరసయ్య, దశనం శ్యామ్, చిలువేరి రవీందర్, మండిగ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా విధానాల ప్రభావాన్ని అంచనా వేయడంలో ప్రయోగాత్మక మూల్యాంకనం కీలకం

కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఆతిథ్య ఉపన్యాసంలో డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ రత్నం



పఠాన్ చేరు, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో సోమవారం నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో అథీనా ఇన్ఫోనామిక్స్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ రత్నం పాల్గొన్నారు. 'ఇది పనిచేసిందా? ప్రజా విధానం కోసం ప్రయోగాత్మక మూల్యాంకనానికి ఒక పరిచయం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నం మాట్లాడుతూ.. ప్రజా విధానాల ప్రభావాన్ని అంచనా వేయడానికి యాదృచ్ఛిక నియంత్రిత పరీక్షలు (ఆర్ సిటిఎస్) సహా ప్రయోగాత్మక మూల్యాంకన పద్ధతులు ఎంతో అవసరమని తెలిపారు. సాక్ష్యాధారిత విధానాలు, కఠినమైన మూల్యాంకనం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాల ఫలితాలను అర్థం చేసుకోవడంతో పాటు, వాటి రూపకల్పనను మెరుగుపరచి సమానమైన ఫలితాలను సాధించవచ్చని వివరించారు. అలాగే విధానాల విజయవంతమైన అమలు, విస్తరణలో ప్రయోగాత్మక పరిశోధనల పాత్ర, అవకాశాలు, సవాళ్లను వివరించారు. అర్థశాస్త్రంలో పీహెచ్‌డీ పొందిన డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ రత్నంకు అనువర్తిత పరిశోధన, ప్రభావ మూల్యాంకనం, అభివృద్ధి విధాన రంగాల్లో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని 28 దేశాల్లో ప్రభుత్వాలు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలతో కలిసి పరిశోధన కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. విద్య, ప్రజా సేవలు, కృత్రిమ మేధస్సు, పాలన రంగాల్లో ఆయన పరిశోధనలు కొనసాగుతున్నాయి. సమర్థవంతమైన, సమ్మిళిత ప్రజా విధానాల రూపకల్పనలో పరిశోధన, అనుభవపూర్వక సాక్ష్యాల ప్రాధాన్యతను ఈ ఉపన్యాసం వివరించింది.

ప్రభుత్వ భూముల విక్రయాలను అడ్డుకోవాలి.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు

మద్దతు తెలిపిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు

శాంతియుత రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మిద్దెల మల్లారెడ్డి బృందం



కూకట్‌పల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం విక్రయించకూడదని డిమాండ్ చేస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేపట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షకు బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు కొమ్మిరి శెట్టి సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, రంగారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దతు తెలిపారు. కూకట్‌పల్లిలోని సుదర్శన్ హుడా ట్రక్ పార్కింగ్ స్థలం, కేపీహెచ్‌బీ పరిధిలోని ప్రభుత్వ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టకూడదని, ప్రజా అవసరాల కోసం వాటిని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల విక్రయాల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, రామకృష్ణ గౌడ్, మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని విక్రయించడం వల్ల భవిష్యత్తులో ప్రజా అవసరాలకు భూముల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు చేపట్టిన ఈ శాంతియుత పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నమ్మిన సిద్ధాంతం కోసం, భుజం మీదనున్న కాషాయ జెండా తెగించి కొట్లాడుతాం

కరీంనగర్ బీజేపీ పాదయాత్రలో కేంద్రహోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా



కరీంనగర్ నవంబర్ 23 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ లో కాషాయ దళ ప్రభంజనాన్ని చూసి నన్ను కన్న ఈ కరీంనగర్ గడ్డ ఉరకలేస్తోందని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం కరీంనగర్ లో నిర్వహించిన బీజేపీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో బీజేపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీతో కలిసి ప్రసంగించారు. ఈ ప్రభంజనాన్ని చూసి నా మనసు పులకరిస్తోందని బండి హర్షం వ్యక్తం చేశారు. నితిన్ నబిన్ కరీంనగర్ గడ్డపై అడుగు పెట్టినంక నా గుండె ఉప్పొంగుతోందని అభినందించారు. నమ్మిన సిద్ధాంతం కోసం, భుజం మీదనున్న కాషాయ జెండా తెగించి కొట్లాడతానని బండి స్పష్టం చేశారు.కరీంనగర్ నా కాషాయ అడ్డా అని తొడగొట్టి సవాల్ విసరాలని ఉందని,తెలంగాణలో బీజేపీ యాడ ఉందన్న కాంగ్రెస్ నేతల్లారా ఇక్కడి ప్రభంజనాన్ని చూడండని పిలుపునిచ్చారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టడానికి కాషాయ దళం ఎట్లా ఉరకలేస్తోందో కాంగ్రెస్ గ్రహించాలన్నారు. నితిన్ నబిన్ కొదమ సింహమని,నబిన్ చూపుల్లో 'వాడి' ఉంది....పక్కన నిలబడితే 'వేడి' తగులుతోందన్నారం. నితిన్ అంటే నిజాయితీ, నైతికత, నబీన్ అంటే నూతనత్వం ఉంటున్నారు.నిజాయితీతో కష్టపడుతూ నూతనత్వంతో పార్టీని ఉరకలేయిస్తున్న నితిన్ నబిన్ నాయకత్వమని బండి కొనియాడారు.నితిన్ ఆషామాషీ లీడర్ కాదని మంచి దమ్మున్న పాయకుడని కొనియొడారు.25 ఏళ్లకే ఎమ్మెల్యే కావడంతోపాటు 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర నితిన్ నబిన్ దని అభినందించారు.45 ఏళ్లకే ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ పార్టీకి అధ్యక్షుడైన ఘనత నితిన్ సొంతం అయిందన్నారు.ఒక సామాన్య కార్యకర్త ఇయాళ బీజేపీని నడిపిస్తున్నడంటే ఇది మామూలు విషయం కాదన్నారు.నితిన్ నబిన్ కి స్కూల్ డేస్ లో రాజకీయాలంటే ఇష్టం లేదని,ఉన్నత విద్య చదివి మంచి పొజిషన్ లో ఉండాలనుకున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ నేర్పిన క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, దేశం కోసం ధర్మం కోసం అంకిత భావమే ఈ స్థాయిలో నిలబెట్టిందన్నారు. కాషాయ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త, నాయకుడు ఇదే సంకల్పంతో పని చేస్తున్నరన్నారు.తెలంగాణల అధికారం కోసం ఏళ్ల తరబడి నా బీజేపీ కార్యకర్తలు చేస్తున్న పోరాటం మామూలుది కాదని నొక్కి చెప్పారు.కాషాయ జెండా మోసి మోసి మోసి కార్యకర్తల భుజాలు కాయలు కాసినయని, లాఠీ దెబ్బలు తిని ఒళ్లంతా గిర్రలు గీసినయన్నారు. అయినా నా బీజేపీ కార్యకర్త ఎన్నడూ భయపడలేదన్నారు. రాహుల్ గాంధీ "సర్"తో మీకొచ్చిన నష్టమేందనో బండి ప్రశ్నించారు. చచ్చిపోయిన 3 కోట్ల మంది ఓట్లను తొలగిస్తే తప్పేందన్నారు.మాజీ ప్రధాని పీవీ, పీసీసీ మాజీ చీఫ్ ఎమ్మెస్సార్ చనిపోయి ఏళ్లు గడుస్తున్నా ఓట్లు తొలగించలేదని 2014కు ముందు అక్రమంగా దేశంలోకి వలస వచ్చిన 4 కోట్ల మంది ఓట్లను తీసేస్తే మీకొచ్చిన నొప్పేందని ప్రశ్నించారు. శాశ్వతంగా వలస వెళ్లిన 6 కోట్ల మంది ఓట్లను తీసేస్తే మీకొచ్చిన నష్టమేందన్నారు.కోటి మంది డూప్లికేట్ ఓట్లను తొలగిస్తే తప్పేందని,18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కల్పిస్తే మీకొచ్చిన బాధేందో తెలియజేయాలన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి వలస వచ్చిన ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ అనుకుంటుందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇకనుండి పప్పూ ఇగ మీ పప్పులుడకవ్ గుర్తుంచుకోవాలని బండి హితవు పలికారు.అక్కడున్నది నిప్పు మోదీ అని టచ్ చేస్తే మాడి మసైపోతారు జాగ్రత్త అని మండిపడ్డారు. నువ్వెన్ని డ్రామాలాడినా, విదేశీ శక్తులతో కలిసి కుట్రలు చేసినా తగ్గేదేలేదని బండి కొట్టిపారేశారం. విదేశీ అక్రమ వలసదారులు ఓట్లు, రేషన్ కార్డులు పొంది ఇక్కడి ప్రజల పొట్ట కొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా ఆయన ప్రశ్నించారు. విదేశీ చొరబాటుదారులు ఈ దేశ ప్రధాని, సీఎంలను నిర్ణయించే అధికారం ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.డ్రగ్స్ బారిన పడి యువత అల్లాడుతుంటే మోదీ కంట తడి పెట్టారని,నషా ముక్త్ భారత్ పేరుతో డ్రగ్స్ రహిత సమాజం కోసం పనిచేస్తున్నారన్నారు. మోదీకి అండగా నిలుద్దాం కాంగ్రెస్ కు 90 సీట్లు, 1 కోటి ఓట్లు వస్తాయనడం పెద్ద జోక్ అని బండి చమత్కించారు. ఏం చేశారని మీకు అన్ని సీట్లు వస్తాయని, ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలని అయన ప్రశ్నించారు.

ఎన్నికలకు రెండేళ్లు ఉండగానే తెలంగాణలో ప్రచార వేడి ఎందుకు

సంపాదకీయం: వనం రామకృష్ణ

ఎన్నికలకు ఇంకా రెండేళ్లు ఉంది. కానీ తెలంగాణలో రాజకీయ పార్టీలకు మాత్రం ఆ గడువు కనిపించడం లేదు. సభలు, సమావేశాలు, పాదయాత్రలు, నియోజకవర్గాల పర్యటనలు, పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు.. సోషల్ మీడియాలో రోజువారీ రాజకీయ సమరం.. చూస్తుంటే ఎన్నికల గడియారం అప్పుడే మోగినట్టుగా ఉంది. 2028 అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ ఇప్పటి నుంచే సంస్థాగత లక్ష్యాలను నిర్దేశించుకుంటోంది. బీఆర్ఎస్ 'కౌంట్‌డౌన్' మొదలైందంటోంది. భాజపా జాతీయ నాయకులను రంగంలోకి దించి రాష్ట్రంలో తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. అంటే మూడు ప్రధాన రాజకీయ శక్తులూ ఎన్నికల దిశగా కదలడం మొదలుపెట్టాయి.ఇందులో ఆశ్చర్యం లేదు. అధికారంలో ఉన్న పార్టీకి అధికారం నిలబెట్టుకోవాలనే తపన ఉంటుంది. ప్రతిపక్షానికి తిరిగి అధికారంలోకి రావాలనే ఆకాంక్ష ఉంటుంది. మూడో శక్తికి తన బలం పెంచుకోవాలనే లక్ష్యం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ఇది సహజమే. కానీ ఇక్కడే ఒక కీలక ప్రశ్న తలెత్తుతోంది. ఎన్నికలకు రెండేళ్లు ముందే రాజకీయ వేడి పెరగడం వల్ల ప్రజలకు ఒరిగేదేమిటి? ప్రచారం పెరుగుతోందా? లేక పాలన వేగం పెరుగుతోందా ఐదేళ్ల పదవీకాలం.. రెండేళ్ల ముందే ఎన్నికల పందెమా ప్రజలు ప్రభుత్వానికి ఐదేళ్ల పదవీకాలం ఇచ్చారు. ఆ కాలమంతా పరిపాలించడానికి ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఇచ్చారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఇచ్చారు. ఉద్యోగాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవడానికి ఇచ్చారు. అలాంటప్పుడు పదవీకాలం ముగియడానికి రెండేళ్లు ఉండగానే పాలనా యంత్రాంగం కంటే రాజకీయ యంత్రాంగమే ఎక్కువగా కదలడం సరైన సంకేతమా ప్రభుత్వం తన పనితీరును ప్రజలకు వివరించాలి. అది ప్రజాస్వామ్య బాధ్యత. కానీ పనితీరును చెప్పడం అంటే ప్రకటనలు గుప్పించడం కాదు. లెక్క చెప్పడం.ఎన్ని హామీలు ఇచ్చారు? ఎన్ని అమలు చేశారు? ఎంత ఖర్చు చేశారు? ఎంతమందికి ప్రయోజనం కలిగింది? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? రాష్ట్ర ఆదాయం ఎంత? అప్పులు ఎంత? సంక్షేమ పథకాల కోసం ఎంత వెచ్చిస్తున్నారు? భవిష్యత్తులో వాటిని కొనసాగించడానికి అవసరమైన వనరులెంత ఈ ప్రశ్నలకు సమాధానాలివ్వకుండా 'మేమే మళ్లీ వస్తాం' అని చెప్పడం రాజకీయ నినాదం కావచ్చు. పాలనా నివేదిక మాత్రం కాదు.ప్రజలు విజయోత్సవాల కంటే ఫలితాలను కోరుకుంటారు. ఒక పథకానికి పేరు పెట్టినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. రైతుకు సకాలంలో సాయం అందితేనే దాని విలువ. ఉద్యోగ ప్రకటన చేసినంత మాత్రాన యువత సమస్య తీరదు. ఉద్యోగం కల్పించినప్పుడే ఫలితం. ఆసుపత్రి భవనం కట్టినంత మాత్రాన వైద్యం అందదు. వైద్యుడు, మందు, పరికరాలు, సకాలంలో సేవ అందినప్పుడే ప్రజలకు ఉపయోగం.ప్రచారం కళ్లకు కనిపిస్తుంది. ఫలితం జీవితంలో కనిపిస్తుంది.ప్రతిపక్షం.. విమర్శకు మించి ప్రత్యామ్నాయంపభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత. అవినీతి ఆరోపణలుంటే విచారణ కోరాలి. నిధుల వినియోగంపై అనుమానాలుంటే లెక్కలు అడగాలి. ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే నిలదీయాలి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలి.కానీ అక్కడితో ప్రతిపక్షం బాధ్యత పూర్తవుతుందా?'ప్రభుత్వం విఫలమైంది' అని చెప్పడం సులభం. 'మేం అధికారంలోకి వస్తే ఎలా పరిష్కరిస్తాం' అనడం కష్టం. అదే అసలైన రాజకీయ పరీక్ష.రైతు సమస్యకు మీ పరిష్కారం ఏమిటి? నిరుద్యోగ యువతకు ఎలాంటి ఉద్యోగ విధానం తీసుకొస్తారు? పరిశ్రమలను తెలంగాణకు ఎలా ఆకర్షిస్తారు? హైదరాబాద్ ట్రాఫిక్‌ను ఎలా నియంత్రిస్తారు? గ్రామీణ మౌలిక వసతులకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారు? ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను ఎలా మెరుగుపరుస్తారు? రాష్ట్ర అప్పులను ఎలా నియంత్రిస్తారు?ఇలాంటి



ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి.ప్రతిపక్షం అంటే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి మాత్రమే కాదు; ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి రూపకల్పన చేసే శక్తి.ఆ దిశగా రాజకీయ పోటీ సాగితే ప్రజాస్వామ్యం బలపడుతుంది. వ్యక్తిగత విమర్శలు, కుటుంబాలపై ఆరోపణలు, పరస్పర దూషణలతో సమయం గడిపితే మాత్రం ప్రజా సమస్యలు వెనక్కి నెట్టబడతాయి.సోషల్ మీడియా.. రోజూ ఎన్నికలే!ముందస్తు ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నది సోషల్ మీడియా. ఒక నాయకుడి వ్యాఖ్య క్షణాల్లో వైరల్ అవుతుంది. దానికి ప్రత్యర్థి ప్రతిస్పందన వెంటనే వస్తుంది. దానిపై మరో ప్రకటన.. మరో వీడియో.. మరో విమర్శ.ఈ చక్రం ఆగదు.రాజకీయ పార్టీలు ప్రజల దృష్టిలో నిరంతరం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యర్థి ముందుగా మాట్లాడితే తాము వెంటనే స్పందించాల్సిందేనన్న ఒత్తిడి పెరిగింది. ఫలితంగా ప్రతి రోజు ఒక చిన్న ఎన్నికల వాతావరణంలా మారుతోంది.కానీ ప్రజాస్వామ్య చర్చ అంటే ప్రతిరోజూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కాదు. వాస్తవాలు, విధానాలు, గణాంకాలు, పరిష్కారాలపై చర్చ జరగాలి.ఒక సమస్యపై వంద పోస్టులు పెట్టడం సులభం. దానికి పరిష్కారం చూపడం కష్టం. ఒక నాయకుడిపై తీవ్ర విమర్శ చేయడం సులభం. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కష్టం.అందుకే రాజకీయ పార్టీలు సోషల్ మీడియా వేగాన్ని పాలనా వేగంగా మార్చాలి. ట్రెండ్ అయ్యే అంశాల కంటే పరిష్కారం అయ్యే అంశాలకే ప్రాధాన్యం ఇవ్వాలి.హామీల పోటీ.. ఖజానాకు పరీక్షఎన్నికలు దగ్గరపడే కొద్దీ హామీలు పెరగడం కొత్తేమీ కాదు. కానీ రెండేళ్ల ముందే ఆ పోటీ మొదలైతే అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారే ప్రమాదం ఉంది.ప్రజా సంక్షేమం అవసరం. పేదలు, రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాలకు ప్రభుత్వ అండ ఉండాలి. ఇందులో సందేహం లేదు. కానీ సంక్షేమానికి ఆర్థిక క్రమశిక్షణ జత కావాలి.ఒక హామీ ప్రకటించే ముందు నాలుగు ప్రశ్నలు అడగాలి. ఎంత ఖర్చవుతుంది?నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?ఎంతకాలం కొనసాగించగలరు?ఇప్పటికే అమలవుతున్న పథకాలపై దాని ప్రభావం ఏమిటి?ఈ లెక్కలు లేకుండా ఇచ్చే హామీలు ఎన్నికల సమయంలో ఆకర్షణీయంగా ఉండవచ్చు. అధికారంలోకి వచ్చిన తర్వాత అవే ఆర్థిక సమస్యలుగా మారవచ్చు.ప్రజలకు తాత్కాలిక ఆకర్షణ కంటే శాశ్వత ఆదాయ భద్రత అవసరం. ఉచితాల జాబితా కంటే నాణ్యమైన విద్య, అందుబాటులో వైద్యం, స్థిరమైన ఉపాధి, మంచి రహదారులు, తాగునీరు, ప్రజా రవాణా, సాగునీరు అవసరం.తెలంగాణ అజెండా ఎవరు నిర్ణయించాలి?రాజకీయ పార్టీలు కాదు.. ప్రజల సమస్యలే రాజకీయ అజెండాను నిర్ణయించాలి.రైతుకు పంటకు గిట్టుబాటు ధర కావాలి. సాగునీరు కావాలి. కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలి. యువతకు ఉద్యోగం కావాలి. నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కావాలి. పరిశ్రమలు రావాలి.గ్రామాలకు రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి అవసరం.హైదరాబాద్‌కు ట్రాఫిక్ సమస్య, వరదల సమస్య, చెత్త నిర్వహణ, కాలుష్యం, తాగునీరు, ప్రజా రవాణా వంటి సమస్యలు ఉన్నాయి.ఇవి ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపించే సమస్యలు కావు. ప్రతి రోజూ ప్రజల జీవితాలను ప్రభావితం చేసేవే.అందుకే ప్రభుత్వానికి ఎన్నికల తేదీ వరకు వేచి చూసే అవకాశం లేదు. ప్రతిపక్షానికీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు.ప్రభుత్వం ఈ రోజే పనిచేయాలి. ప్రతిపక్షం ఈ రోజే ప్రశ్నించాలి. ప్రజలు ఈ రోజే గమనించాలి.ముందస్తు ప్రచారం కాదు.. ముందస్తు పనితీరు కావాలిరాజకీయ పార్టీలకు 2028 లక్ష్యాలు ఉండటం తప్పు కాదు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వస్తామని చెప్పుకోవచ్చు. బీఆర్ఎస్ తిరిగి వస్తామని ధీమా వ్యక్తం చేయవచ్చు. భాజపా తన బలాన్ని విస్తరించుకోవచ్చు. ఇవన్నీ రాజకీయ ప్రక్రియలో భాగమే. ప్రస్తుత పరిస్థితుల్లో మూడు పార్టీలూ తమ తమ వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి.కానీ ప్రజలకు మాత్రం ఒకటే ప్రశ్న."మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అధికారంలోకి వస్తే ఏం చేస్తారు?"ఈ రెండు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పగలిగిన పార్టీకే ప్రజల విశ్వాసం లభిస్తుంది.ఎన్నికలకు రెండేళ్లు ఉన్నాయన్నది రాజకీయ పార్టీలకు ప్రచారానికి ఇచ్చిన అదనపు సమయం కాదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి లభించిన అదనపు అవకాశం.ఈ కాలాన్ని సభలు, పోస్టర్లు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో నింపితే రాజకీయ శబ్దం పెరుగుతుంది. కానీ ప్రజల జీవితాల్లో మార్పు రాదు.అందుకే ఇప్పుడు తెలంగాణకు కావాల్సింది ముందస్తు ఎన్నికల వాతావరణం కాదు.. ముందస్తు పనితీరు.ప్రభుత్వం 'మేం ఏం చేశాం' అనే లెక్కను ప్రజల ముందు పెట్టాలి. ప్రతిపక్షం 'మేం ఏం చేస్తాం' అనే ప్రత్యామ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకమల్ల రెండెడ్డి

ప్రభుత్వ ఖాళీ స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించాలి

మాదాపూర్‌లో పశువైద్యశాలను పునరుద్ధరించాలి

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి బృందం



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : ప్రభుత్వ స్థలాల పరిరక్షణతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాందులు అందజేశారు. మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని మదీనగూడ డివిజన్ హుడా కాలనీలో ప్రభుత్వానికి సంబంధించిన పలు ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటికి వెంటనే ప్రహరీ గోడలు నిర్మించాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా వదిలేస్తే భవిష్యత్తులో కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హైటెక్ సిటీ డివిజన్ పరిధిలోని మాదాపూర్ గ్రామం సర్వే నంబర్ 87లో గతంలో ఉన్న పశువైద్యశాలను కూల్చివేయడంతో స్థానిక ప్రజలు, పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ మాదాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు మరో ఫిర్యాదు అందజేశారు. పశువైద్యశాలను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన డిప్యూటీ కమిషనర్, గతంలో ఉన్న విధంగా ప్రహరీ గోడ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. స్పందించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రామకృష్ణ గౌడ్, మహ్మద్ అల్లావుద్దీన్ పటేల్, డాక్టర్ సుదర్శన్, సాబీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి -- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి

-- భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయిమెంట్ యాక్ట్‌ను తీసుకురావాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ డిమాండ్



కరీంనగర్ నవంబర్ 23 లోకల్ గైడ్ ప్రతినిధి : ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ కల్పించేలా భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయిమెంట్ యాక్ట్‌ను తీసుకురావాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరీంనగర్‌లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంజిత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థులు, యువత తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి యుగంధర్,జిల్లా ఆఫీస్ బేరర్స్ కసిప్యాజుల సంతోష్ చారి చంచల మురళి చంచల రవి, కాల్వ శ్రీనివాస్, పినమల్ల ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ బస్తీ దవాఖానలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన..రక్తపు జంగం గౌడ్

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి.. తల్లిదండ్రులకు విజ్ఞప్తిలి



శేరిలింగంపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ బస్తీ దవాఖానలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రక్తపు జంగం గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పోలియో చుక్కలు ఎంతో కీలకమని, పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు నిర్ణీత సమయంలో పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో వంటి ప్రజారోగ్య కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న మంచి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి తల్లిదండ్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తపు జంగం గౌడ్‌తో పాటు స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో ఘనంగా బీఆర్ఎస్

రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్) : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 59వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం కామేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య ప్రత్యేకంగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలను నిర్వహించారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు స్వామి, ఉపాధ్యక్షులు సామా మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, మూడ్ కృష్ణ ప్రసాద్, ఆదూరి ప్రసాద్, అజ్మీరా రాజు, చిప్పలపల్లి శ్రీనివాస్, గడ్డం వెంకటేశ్వర్లు, మేదర శ్రీనివాస్, కన్నమాల రాంబాబు స్వామి, ఆరుద్ర బ్రహ్మం, మంచాల వెంకన్న, ముప్పాల రాము, గంట సంపత్, గునిగంటి వెంకటేశ్వర్లు స్వామి, నిమ్మల సైదులు తదితరులు పాల్గొన్నారు.

యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై సీఎంసీ అవగాహన కార్యక్రమాలు

'వన్ హెల్త్' విధానంతో మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు చర్యలు



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : ప్రపంచ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఏంఆర్) అవగాహన వారోత్సవం (నవంబర్ 18-24) సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) మూడు జోన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం, ఔషధ నిరోధకతను నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా 64 డెయిరీ ఫారాల్లో పశువులకు పశువైద్యుల సూచన మేరకే యాంటీబయాటిక్స్ వినియోగించాలని, పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. కూకట్‌పల్లి జోన్‌లోని 48 ఆసుపత్రుల్లో ఐఈసి ప్రచార సామగ్రిని ప్రదర్శించి, ఇన్ఫెక్షన్ల నివారణ, నియంత్రణపై సూచనలు అందించారు. మూడు జోన్ల పరిధిలోని 54 పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యుల సలహా లేకుండా మందులు వాడకూడదని, సూచించిన చికిత్సను పూర్తిచేయాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యాన్ని సమన్వయం చేసే 'వన్ హెల్త్' విధానంతో ఏఏంఆర్ ను నివారించి నియంత్రించాల్సిన అవసరాన్ని సీఎంసీ స్పష్టం చేసింది. యాంటీబయాటిక్స్‌ను అనవసరంగా వినియోగించకుండా అర్హత కలిగిన వైద్య నిపుణుల సూచనల మేరకే మందులు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రజావాణిలో 53 ఫిర్యాదులు స్వీకరించిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్

ప్రజా సమస్యలను నేరుగా విని, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 53 ఫిర్యాదులు అందగా, పట్టణ ప్రణాళిక విభాగానికి 34, ఇంజినీరింగ్‌కు 11, భూసేకరణకు 2, పారిశుద్ధ్యానికి 2, విద్యుత్ విభాగానికి 1, ఆర్థిక, ఖాతాల విభాగానికి 1, చెరువుల విభాగానికి 1, ఆస్తి పన్ను విభాగానికి 1 ఫిర్యాదు అందాయి. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి, ఆన్‌లైన్ ఫిర్యాదుల పర్యవేక్షణ లింక్ ద్వారా పరిష్కార స్థితి, పురోగతిని తెలుసుకునే అవకాశం కల్పించారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సకాలంలో సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎంసీ వెల్లడించింది.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల కల్పన



లోకల్ గైడ్ 23నవంబర్ : కామారెడ్డి టౌన్ కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాంధారి మండల కేంద్రానికి చెందిన ఆకుల కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్ లో నియామక పత్రాన్ని సోమవారం అందచేశారు. పార్టీ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. తన పై ఎంతో నమ్మకం ఉంచి కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ఆకుల కల్పన ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. సభ్యత్వం నమోదుతో పాటు పార్టీ కార్యక్రమా లను ప్రజల్లోనికి తీసుకెళ్తానన్నారు. తనను కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ భవన్ లో ఆకుల కల్పనకు రాష్ట్ర అధ్యక్షారాలిచే నియామక పత్రం అందచేసిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, ఎల్లారెడ్డి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాంధారి మాజీ ఎంపిపి ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'సైబరాబాద్ మూవ్స్' కార్యక్రమం

నవంబర్ 26 నుంచి 28 వరకు టీ-హబ్, టీ-వర్క్‌లో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సైబరాబాద్ మూవ్స్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. నవంబర్ 26 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లోని టీ-హబ్, టీ-వర్క్ వేదికలుగా మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వ శాఖలు, సంస్థలు, పరిశ్రమల ప్రతినిధుల కోసమే కాకుండా ప్రతి ఒక్క పౌరుడి కోసం రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా రోజువారీ ప్రయాణాల్లో ఎదురవుతున్న సమస్యలు, రహదారి భద్రత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్య నివారణ, ప్రజా రవాణా ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'దిల్ ఖోలో, నో సోలో, సాత్ చలో' అనే సందేశంతో వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, ప్రజా రవాణా, కార్‌పూలింగ్, సమిష్టి ప్రయాణ విధానాలను ప్రోత్సహించనున్నారు. సురక్షితమైన, పర్యావరణహితమైన రవాణా వ్యవస్థ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని కాలనీలు, అపార్ట్‌మెంట్లు, సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా 'సైబరాబాద్ మూవ్స్' కార్యక్రమ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, భవిష్యత్తులో సురక్షితమైన ప్రయాణానికి బాటలు వేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

పోలీస్ అంటే భయం కాదు భరోసాఅని నిరూపిస్తున్న ఆ పోలీస్ స్టేషన్ ఎస్సై



లోకల్ గైడ్ (23నవంబర్ కామారెడ్డి టౌన్) : విధిల నిర్వహణలో నిబద్ధత ప్రజాసేవలో మానవత్వం ఎల్లారెడ్డి మండల ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎల్లారెడ్డి ఎస్సై రాజు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని ఆ పోలీస్ స్టేషన్. కాకి దుస్తులు వేసుకుంటేనే కఠినంగా ఉండాలని రూల్ ఎక్కడా లేదని. ఆ కాకి వెనుక కూడా మానవత్వం. సేవాగుణం ఉంటాయని నిరూపిస్తున్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎస్సై రాజు పోలీస్ శాఖలో ఉన్న విధులను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే గుణంతో మండల ప్రజలు అభిమానాన్ని చురగొంటున్నారు. పోలీస్ శాఖలో అప్పగించిన ప్రతి వీధిని తూచతప్పకుండా నిర్వహించడంలో ఎస్సై రాజు ముందుంటారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణ. నేర నియంత్రణ. అక్రమ కార్యకలాపాల అరికట్టడం. రాత్రి గస్తీ నిర్వహణ వంటి విధులన్నిటిని అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు స్టేషన్ కే పరిమితం కాకుండా ఫీల్డ్ లో ఉంటూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు పోలీస్ ఉద్యోగం అంటే కేవలం కేసులు పెట్టడమే కాదు ప్రజలకు సేవ చేయడం అనే సిద్ధాంతాన్ని ఆయన నమ్ముతారు అందుకే స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితుడిని తన కుటుంబ సభ్యులు ఆదరిస్తారు వృద్ధులు. మహిళలు. పేదలు సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో వింటూ.వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తారు. ఆయనలోని ఈ సేవ గుణమే మండల ప్రజలను ఆకట్టుకుంటుంది నేరస్తుల పట్ల ఆ సాంఘిక శక్తుల పట్ల ఎక్కడ రాజీ పడకుండా కఠినంగా వ్యవహరిస్తారు. అదే సమయంలో అమాయకులు. బాధితుల పట్ల మృదువుగా. మానవత్వంతో వ్యవహరిస్తారు. ఈ సమతుల్య పోలీస్ సింగ్ వల్లనే ఎల్లారెడ్డి మండలంలోని నేరాల గణనీయంగా తగ్గాయని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని యువత మత్తుపదార్థాలు.గంజాయి. పేకాట వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు.కళాశాలలల్లో అవగ్రహణ సదస్సులు పెట్టి యువతను చైతన్యవంతులను చేస్తున్నారు. యువతకు ఆయన ఒక మార్గదర్శగా. ఒక అన్నగా మారారు. ఆయన నిజాయితీ నిబద్ధత. సేవా గుణాన్ని చూసి జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల నుండి వస్తున్న అభిమానం అధికారుల నుండి వస్తున్న ప్రశంసలు ఆయనను మరింత బాధ్యతగా పనిచేసేలా చేస్తున్నాయి. ఇలాంటి ఆఫీసర్లు ఉంటే పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఇలా విధులను సక్రమంగా నిర్వహిస్తూ. ప్రజాసేవ గుణంతో ముందుకు సాగుతున్న ఎల్లారెడ్డి ఎస్సై రాజు మరిన్ని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఎల్లారెడ్డి మండల ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ వార్త జర్నలిస్ట్ గైని శ్రీకాంత్.

ప్రజల చెంతకే స్మార్ట్ రేషన్ కార్డులు..

సర్పంచ్ ఉమా నరేష్ చొరవకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అండ

ఉపసర్పంచ్ లాలు మంగ, వార్డు సభ్యురాలు సౌందర్య నగేష్ ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 23 (లోకల్ గైడ్): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందు తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ లాలు మంగ, వార్డు సభ్యురాలు సౌందర్య నగేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాలు మంగ, వార్డు సభ్యురాలు సౌందర్య నగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాంల నిర్మాణం కోసం

కృష్ణానది తీర ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు



లోకల్ గైడ్ కృష్ణ నవంబర్ 23 : చెక్ డ్యాంల నిర్మాణం కోసం మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కృష్ణ మండలం పరిధిలోని ముడుమాల్ గ్రామ శివారులోని కృష్ణానది చెక్ డ్యాం నిర్మాణం పరిసరాల ప్రాంతాలని జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి సోమవారం పరిశీలించారు.కృష్ణ భీమా నదుల పరివాహక ప్రాంతా లైనా సుకూరు లింగపలి, కూసుమూర్తి, కళ్ళహళ్లి, తంగడిగి, గురుజాల, హిందూపూరు,ముడుమాల్, గుడేబాల్లూర్, మురహ దొడ్డి గ్రామాల రైతులు కృష్ణ బీమా ఒడ్డున ఉన్నా ఎత్తి పోతల పతకల ద్వారా, ప్రవైట్ మోటర్లు ద్వారా సాగు నిరుతో రబీ, ఖరీఫ్ రెండు సీజన్లకు రెండు పంటలు వరి వ్యవ సాయ సాగు చేస్తు రైతులు, కౌలు రైతులు జీవానోపాది పొందుతన్నారు.కాలాను గుణంగా వర్షాలు సమ్మ ద్దిగా కురువక ఎండాకా లంలో వరి సాగుకు ఇబ్బంది పడుతున్నా రు,అప్పులు సప్పులు చేసి,పగలు అనక రాత్రులు అనక కష్టాలు పడి పండిం చిన పండిన పంటలు దిగుబడి రాక, ధరలు లేక నష్టం పోయిన వ్యవసాయ రైతులు,భూములు బీడు భూములుగా మర్చి పట్టణలకు వలస పోయి పట్టణలో తాపి మేస్త్రిగా, వంటమనుషులుగా, వివిధ రకాల పనులు చేస్తూ జీవానోపాధి పొందుతు న్నారు.వ్యవసాయ రైతులు మంత్రి వాకిటి శ్రీహరి దృష్టిలో తీసుకురావా డంముతో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ బీమా నదుల ఒడ్డున ఉన్నా వేల ఎకరాలు సాగు భూములకు నిరందా కా,సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులు ఆవేద నను మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్య మంత్రి రేవెంత్ రెడ్డి ద్రుష్టికి తీసుకుని వచ్చి ప్రభుత్వం కృష్ణ బీమా నదులపై కూసుమూర్తి, కొల్పూర్ రెండు చోట్ల చెక్ డ్యాం ఏర్పాటుకు సముఖం వ్యక్తం చేశారు.అందులో భాగంగా కృష్ణ బీమా నదు లు పై హెలికాప్టర్ ద్వారా సర్వే నిర్వహించారు.ఈ చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంత రైతులకు సాగునీటి విషయంలో ఎంతో మేలు చేకూరనుంది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమ వుతాయని అధికారులు తెలిపారు. జిల్లా ఇరిగేషన్ అధికారులు వెంట, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు విజయప్ప గౌడ, నాయకు లు నాగేశ్వర్ రావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే- కాంగ్రెస్ దేయం



నారాయణపేట నవంబర్ 23:పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాం రెడ్డి అన్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ కుటుంబ భీమా పతకం ప్రారంబించారు.ఈసందర్భంగా మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తమ ధ్యేయంగా పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంది రమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని మాగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మాగనూరు మండలంలోని ఎనిమిది గ్రామాలలో స్టార్ట్ చేయడం జరిగింది . అందులో అమ్మ పల్లి అడ్డిసత్యారం కోల్పూర్ మదిపల్లి మాగనూర్ గురు రావులింగంపల్లి కొత్తపల్లి వర్మూర్ గ్రామాలలో ప్రారంభించడం జరిగింది గత ప్రభుత్వం భూములు ఉన్నటువంటి రైతులకు మాత్రమే 5 లక్షల రైతు బీమా వర్తింపచేసేది కానీ ఇప్పుడున్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూములున్న రైతులకు భూములు లేనటువంటి రైతు కూలీలక

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రెండెప్ప

రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలి : రమణ

నారాయణపేట నవంబర్ 23:నారాయణపేట మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్

జూనియర్, జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ , క్రాస్ కంట్రీ పోటీలను జిల్లా

అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ జెండా ఊపి పరుగు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారని, సబ్ జూనియర్ లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 30 డిసెంబర్ 1 న నిజామాబాద్ లో నిర్వ హించే 12 వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు . అలాగే క్రాస్ కంట్రీ లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 6 న నారాయణపేట లో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి , పీడీ బీరప్ప , హేమలత , తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీను.



నారాయణపేట నవంబర్ 23 : ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ వివిధ అంశా లపై అర్జీలను సమర్పిం చారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతా యుతంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కాగా, సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 18 అర్జీలు అందినట్లు కలెక్టరేట్ ప్రజావాణి విభాగం అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దు

అధికారులకు కలెక్టర్ ఆదేశం



లోకల్ గైడ్ కృష్ణ నవంబర్ 23 : ప్రజల ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తాసిల్దారును ఆదేశించారు. సోమవారం కృష్ణ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖి చేశారు. రికార్డ్ గదిని తనిఖీ చేసిన కలెక్టర్ కంప్యూటర్ గదిని తనకి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్ ఎవరు చేస్తారని సెక్షన్ వారిని అడిగి తెలు సుకున్నారు.తహసీల్దార్ పై ఆగ్రహం చేసినారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని తాసిల్దార్ను ఆదేశించారు.

మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి.

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాంతో కలిసి మాతృవియోగంపై సంతాపం



లోకల్ గైడ్ (23కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి: నిజాంసాగర్ మాజీ జడ్పీటీసీ ప్రదీప్ మాతృమూర్తి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాంతో కలిసి ఆదివారం ప్రదీప్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిక్కనూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పరంధాములు, అఫిజ్ పటేల్, బాలకిషన్, నీల రవి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల కోసం చర్చిలకు రూ. 30 వేల ఆర్థిక సహాయం:

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్

ఖమ్మం, నవంబర్ -23: లోకల్ గైడ్ బ్యూరో : తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా, కాంతివంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చర్చిలలో సున్నం వేయడానికి (వైట్ వాష్), విద్యుత్ దీపాలంకరణకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఖమ్మం జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి చర్చికి రూ. 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందని ఆయన అన్నారు. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం లేదా ట్రస్ట్ చట్టం కింద నమోదై ఉండి, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, నిర్వహణ కమిటీ కలిగి ఉండి, క్రమం తప్పకుండా ప్రార్థనలు జరుగుతున్న చర్చిలు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అయితే, ఒక్కో చర్చి నుండి ఒక్క దరఖాస్తు మాత్రమే పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. అర్హత కలిగిన మరియు నమోదిత చర్చిలన్నీ 23-11-2026 నుండి 30-11-2026 వరకు ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ (ఘ్ఘఘ్.స్రశీఎఎం.ఎన్స్రవ్.స్రశేజ.అఅ) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు విజయవంతంగా సమర్పించిన తర్వాత, దరఖాస్తుదారులు ఆ ప్రింట్ కాపీకి చర్చి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నకలు, నిర్వహణ కమిటీ తీర్మానం నకలు, చర్చి బ్యాంక్ పాస్ బుక్ లేదా క్యాన్సిల్డ్ చెక్ నకలు, చర్చి పాస్టర్/అధ్యక్షులు/కార్యదర్శి ఆధార్ కార్డు నకలు, చర్చి యొక్క ఇటీవలి ఫోటోలు, ఈ నిధులను సున్నం వేయడానికి, దీపాలంకరణకు మాత్రమే ఉపయోగిస్తామని తెలిపే అండర్ టేకింగ్ పత్రాలను జతచేసి 30-11-2026 లోపు వివి పాలెంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గడువు తర్వాత వచ్చిన, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబడవని స్పష్టం చేశారు. జిల్లాలోని పాస్టర్లు, చర్చి కమిటీ సభ్యులు, క్రైస్తవ సామాజిక నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొండుర్గ్ మండల కేంద్రంలో గ్రంథాలయ నిర్మాణం పూర్తి ఎప్పుడూ..

ఆధునాతన సౌకర్యాలతో నూతన లైబరీని ప్రజలకు అందుబాటులోకి తేవాలి...

గ్రంథాలయాలు సమాజ్య చైతన్య నిలయాలు భావితరాలకు విజ్ఞాన కేంద్రాలు

ప్రజా వానిలో విన్నవించినా టీఆర్పీ నాయకులు దర్గా వెంకటయ్య ..



లోకల్ గైడ్ న్యూస్ 23 కొండుర్గ్.. : కొండుర్గు మండల కేంద్రంలో నిర్మాణ దశలో అసంపూర్ణంగా మిగిలి ఉన్న లైబ్రరి భవన నిర్మాణమును వెంటనే పూర్తి చేయాలని సోమవారం టీఆర్పీ కొండుర్గ్ మండల నాయకులు సోమవారం ప్రజావాణిలో ఎంపిడిఓ శ్రీరామ్ కు వినతి పత్రం సమర్పించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో అసంపూర్ణ దశలో కేవలం స్లాబ్ వరకే పనితో మిగిలిపోయినా నూతన లైబ్రెరీ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని,,ఆధునాతన సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని పాఠకులకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలనీ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వలన లైబ్రరి ప్రజలకు పాఠకులకు ప్రతి రోజు నిరాశను కలిగిస్తుందని, పాఠకులు చదువుకునేందుకు వీలుగా నిర్మాణము వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు పుస్తకాలు ,మంచిని పెంచి అజ్ఞానంను దూరంచేసి విజ్ఞాన సామజ్యం వైపు మనిషిని నడుపుతూ నవ సమాజాన్ని చైతన్యం చేస్తాయని ప్రతి గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు ఈకార్యక్రమంలోకొండుర్గ్ మండలాధ్యక్షులు దర్గ వెంకటయ్య, తాలూకా ఉపాధ్యక్షులు మీదికేరి రాధాకృష్ణ,చౌదరిగూడ మండలాధ్యక్షులు డి రాములు, చౌదరిగూడ మండల ఉపాధ్యక్షులు గుర్రంపల్లి నర్సిములు జిల్లెల్ల జోసెఫ్ పాల్గొన్నారు

బిస్లరీ నీటి నాణ్యతపై ఎఫ్ఎస్ ఎస్ఐ సంచలన ప్రకటన

రెండు దశల ల్యాబ్ పరీక్షల్లోనూ విఫలమైన నమూనా..

కంపెనీపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి

క్యాన్సర్ ముప్పుతో సంబంధం

ఉన్న రసాయనాల గుర్తింపు

బాటిల్ వాటర్ భద్రతపై దేశవ్యాప్తంగా చర్చ

-ప్రత్యేక కథనం



హైదరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు తాగునీటి కోసం నమ్మకంతో కొనుగోలు చేసే ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్ బిస్లరీ నాణ్యతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తాయి. భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ ఎస్ఏఐ) నిర్వహించిన ప్రయోగశాల పరీక్షల్లో బిస్లరీ ఇంటర్నేషనల్‌కు చెందిన ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నమూనా సురక్షితం కాదని తేలడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో కంపెనీపై చట్టపరమైన చర్యలకు కూడా రంగం సిద్ధమైంది. "బ్రోమేట్ పరిమితికి మించి.. తొలి పరీక్షలోనే అభ్యంతరాలు" ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించిన వివరాల ప్రకారం, బిస్లరీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రాంగణం నుంచి ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (మినరల్ వాటర్ కాకుండా) నమూనాను సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ పరీక్షల్లో నీటిలో బ్రోమేట్ నిర్దేశిత పరిమితికి మించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ నమూనాను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 ప్రకారం సురక్షితం కాని ఆహార ఉత్పత్తిగా ప్రకటించారు. బ్రోమేట్ అనేది నీటి శుద్ధి ప్రక్రియలో ముఖ్యంగా ఓజోన్ ద్వారా క్రిమిసంహారక చర్యలు చేపట్టే సమయంలో ఏర్పడే రసాయన ఉప ఉత్పత్తి. దీర్ఘకాలం అధిక మోతాదులో శరీరంలోకి చేరితే ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ సి) దీనిని మానవులకు క్యాన్సర్ కలిగించే అవకాశం ఉన్న పదార్థాల ((గ్రూపు 2బి) జాబితాలో చేర్చింది. "కంపెనీ అప్పీల్ చేసినా.. రెండో పరీక్షలోనూ సురక్షితం కాదని నిర్ధారణ" తొలి పరీక్ష ఫలితాలపై బిస్లరీ కంపెనీ అప్పీల్ చేయడంతో నమూనాను మరో రిఫరల్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో పాలీన్యూక్లియర్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్ (పిఏహెచ్ఎస్) ఉన్నట్లు గుర్తించారు. దీంతో రెండో ప్రయోగశాల కూడా ఆ నమూనాను సురక్షితం కాదని ప్రకటించింది. పిఏహెచ్ఎస్, అనేవి అనేక రకాల రసాయన సమ్మేళనాల సమూహం. వీటిలో కొన్ని పదార్థాలు క్యాన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. ఇవి సాధారణంగా పారిశ్రామిక కాలుష్యం, ఇంధనాల అసంపూర్ణ దహనం, పొగ వంటి వనరుల ద్వారా పర్యావరణంలోకి చేరుతాయి. అయితే బిస్లరీ నమూనాలో ఏ రకమైన పిఏహెచ్ఎస్ ఎంత మోతాదులో ఉన్నాయనే పూర్తి వివరాలు ప్రస్తుతం బహిరంగంగా వెల్లడికాలేదు. "కంపెనీపై కేసుకు అనుమతి.. వినియోగదారుల భద్రతే కీలకం" రెండు దశల ప్రయోగశాల పరీక్షల్లోనూ నమూనా సురక్షితం కాదని తేలడంతో ఎఫ్ఎస్ఎస్ఏఐ బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 కింద ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసింది. అయితే ఇది న్యాయస్థానంలో నేరం నిరూపితమైనట్లు కాదు. తదుపరి చట్టపరమైన విచారణ జరగాల్సి ఉంది. మరోవైపు, తాగునీటి భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని, నాణ్యత నియంత్రణలో కఠిన ప్రమాణాలు పాటిస్తున్నామని బిస్లరీ సంస్థ వెల్లడించినట్లు వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొంది. గతంలో గోవా ప్లాంట్ నుంచి సేకరించిన నమూనాలో లీటరుకు 12 మైక్రో గ్రాముల బ్రోమేట్ ఉన్నట్లు తేలిందని, అయితే తాము ఏర్పాటు చేసిన స్వతంత్ర పరీక్షల్లో పరిమితుల్లోనే ఉన్నట్లు గుర్తించామని కంపెనీ తెలిపింది. "ప్రజలు ఏం చేయాలి?" వినియోగదారులు నీటి బాటిల్ కొనుగోలు చేసేటప్పుడు సీల్, తయారీ తేదీ, బ్యాచ్ నంబర్, ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్స్ వివరాలు పరిశీలించాలి. నాణ్యతపై అనుమానం ఉన్న ఉత్పత్తులను వినియోగించకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. బ్రోమేట్, పిఏహెచ్ఎస్ వంటి రసాయనాలను కేవలం నీటి రంగు, రుచి, వాసన ఆధారంగా గుర్తించడం సాధ్యం కాదు. ఇందుకు ప్రయోగశాల పరీక్షలే అవసరం. "ముఖ్యంగా గమనించాల్సిన విషయం" ఈ వ్యవహారం ఒక నిర్దిష్ట నమూనాకు సంబంధించినది మాత్రమే. బిస్లరీకి చెందిన అన్ని బాటిళ్లు కలుషితమయ్యాయని ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రకటించలేదు. ప్రభావిత బ్యాచ్ వివరాలు, మార్కెట్‌లోని ఇతర ఉత్పత్తుల పరిస్థితి, రీకాల్ అవసరంపై స్పష్టత రావాల్సి ఉంది. అయినప్పటికీ ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన తాగునీటి నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది తెలియజేసింది

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించాలి : ఎస్పీ వినీత్



నారాయణపేట నవంబర్ 23 : పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంది స్తున్న ఉచిత శిక్షణలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభ్య ర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం సాధించా లనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాల నతో నిరంతరం చదవాలని సూచించారు. పోలీస్ శాఖ కల్పిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ఈవెంట్స్‌లోనూ ప్రతిభ కనబరచాలని తెలిపారు.నారాయణపేట ఇక వెనుకబడిన జిల్లా అనే పేరు ఉండకూడదు. ఇక్కడి నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమై పోలీస్ ఉద్యోగాలు సాధించి జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులం దరూ ఉద్యోగాలు సాధించి తిరిగి నారాయణపేట జిల్లాకే రావాలని, ఉద్యోగా లు పొందిన తర్వాత తమ గ్రామాలు, మండలాల్లోని ఇతర యువతకు స్ఫూర్తిగా నిలిచి వారిని కూడా ఉద్యో గాల వైపుప్రోత్సహించాలని కోరారు.ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులు శిక్షణ నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధిం చిన వారికి మెయిన్స్ వరకు శిక్షణ కొనసాగించాలని ఎస్పీని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి శిక్షణ అంది స్తామని హామీ ఇచ్చారు. ప్రిలిమ్స్ అనంతరం నిర్వ హించే దేహదారుఢ్య పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్స్‌లోనూ రాణించినప్పుడే పోలీస్ ఉద్యోగం సాధ్యమవు తుందని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహణకు కృషి చేసిన డీసీఆర్బీ డీఎస్పీ మహేష్, నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు, ఎస్ఐలు, అధ్యాపకులను ఎస్పీ అభినందించారు. ట్రైనీ డీఎస్పీలు మాట్లాడుతూ తాము కూడా గతంలో ఇలాగే శిక్షణ పొంది ఈ స్థాయికి చేరుకున్నామని, అభ్యర్థులు పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీలు దైనంపల్లి ప్రవీణ్, బానోతు శ్రీనికేష్ నాయక్, పూజారి అనురాగ్, సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఫ్యాకల్టీ ఇన్‌చార్జి చారి, అధ్యాప కులు, శిక్షణ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ సర్కిల్-48 ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు

సంబంధిత విభాగాలకు ఫిర్యాదుల బదిలీ



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని సీఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం మూడు ఫిర్యాదులు అందాయి. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, అధికారులు వాటిని స్వీకరించి నమోదు చేశారు. విభాగాల వారీగా అందిన ఫిర్యాదుల్లో టౌన్ ప్లానింగ్ విభాగానికి ఒకటి, రెవెన్యూ విభాగానికి ఒకటి, ఇంజనీరింగ్ విభాగానికి ఒక ఫిర్యాదు అందినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా అన్ని విభాగాలకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన మూడు ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగింది. ఆయా సమస్యలపై పరిశీలన జరిపి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

వస్పూల ఎస్సీ హాస్టల్‌లో వైద్య శిబిరం

111 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



మిడ్జిల్ నవంబర్ 23 (లోకల్ గైడ్) : మండల పరిధిలోని వస్పూల గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 111 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగావిద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన అలవాట్లు, పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించారు.విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మీర్జా అలీ, సీహెచ్ఓ అయ్యుబ్ ఖాన్, హాస్టల్ వార్డెన్ రవికుమార్, ఆరోగ్య సిబ్బంది సంపత్ కుమార్, పారిజాత, ఆశ కార్యకర్త లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం

ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : రామారెడ్డి మండలం కేంద్రంతో పాటు అన్నారం, రెడ్డిపేట్, గొడుగు మల్లి తండా, జగదంబ తండా, ఇసన్నపల్లి, గిద్ద, పోసాని పేట్, గోకుల్ తండా, మోషన్ పూర్, రంగంపేట గ్రామలలో సోమవారం రోజున ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గ్రామ సర్పంచులు ప్రారంభించారు, సర్పంచ్లు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని అన్నారు, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, తాసిల్దార్ ఉమలత మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరు అర్హులు అని అన్నారు, ప్రతి ఒక్క లబ్ధిదారుడు అతని కుటుంబంలో ఒక నామిని ఎంపిక చేసుకోవాలని చెప్పారు, ఈ యొక్క పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఉన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు, కుటుంబం పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు, కుటుంబం ఆర్థిక ఇబ్బందులు కలగకుండా భరోసా కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు, బండి ప్రవీణ్, నాగులపల్లి రాజేందర్, రవి నాయక్, లతా నంద నాయక్, సుద్దాల లింగం, దోకి లచ్చయ్య, సరిత శ్రీనివాస్ గౌడ్, జూరా లక్ష్మిరాజయ్య, మోహన్ నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజు, సంజీవ్, సాగర్ గౌడ్, సత్యవతి, జి పి ఓ లు, స్వామి, దుర్గాప్రసాద్, ఉప సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

4,122 మందికి పైగా చిన్నారుల అభిప్రాయాల సేకరణ

బాలల స్నేహపూర్వక నగరంగా సైబరాబాద్ తీర్చిదిద్దడమే లక్ష్యం



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో, యుఎన్ఐఈఎఫ్ సాంకేతిక సహకారంతో చేపట్టిన 'లిసనింగ్ టు చిల్డ్రన్-చైల్డ్ ఫ్రెండ్లీ సీఎంసీ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం (నవంబర్ 22) కార్పొరేషన్ పరిధిలోని 3 జోన్లు, 16 సర్కిళ్లు, 76 వార్డుల్లో చిన్నారులతో క్షేత్రస్థాయి సంప్రదింపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం "4,122 మందికి పైగా చిన్నారుల" అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ప్రతి వార్డుకు ఇద్దరు నుంచి ముగ్గురు శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లను (ఆర్ పిఎస్) నియమించి, కనీసం 50 మంది చిన్నారుల అభిప్రాయాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పార్కులు, ఆటస్థలాలు, పాఠశాలలు, నివాస ప్రాంతాలు, కమ్యూనిటీ కేంద్రాల్లో చిన్నారులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. యుఎన్ సిఈఎఫ్ రూపొందించిన 'చైల్డ్ ఫ్రెండ్లీ వార్డ్ చెక్‌లిస్ట్' ద్వారా భద్రత, పర్యావరణం, మౌలిక సదుపాయాలు, చిన్నారుల నిత్యజీవితానికి సంబంధించిన 12 ప్రధాన అంశాలపై అభిప్రాయాలు సేకరించారు. చిన్నారులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రశ్నావళిని అందించారు. మొదటి దశ సమాచార సేకరణ విజయవంతంగా పూర్తికాగా, తదుపరి ఫేజ్-2, ఫేజ్-3లో ప్రశ్నావళి, గ్రూప్ డిస్కషన్ల ద్వారా మరింత సమాచారం సేకరించనున్నారు. చిన్నారుల నుంచి అందిన సూచనలను అంశాల వారీగా వర్గీకరించి, భవిష్యత్ పట్టణ ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అమలు చేయాలని సీఎంసీ అధికారులు నిర్ణయించారు. చిన్నారుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా స్పందించే "

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకుర్తి రెండెడ్డి

అయ్యవారిపల్లిలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై విచారణ జరపాలి

జిల్లా కలెక్టర్, డీపీఓకు వార్డు సభ్యుల ఫిర్యాదు

మిడ్జిల్, నవంబర్ 23 (లోకల్ గైడ్) : మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామపంచాయతీలో గత పాలకవర్గం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు.2019 నుంచి 2023 వరకు గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ఖర్చుల వివరాలను సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం కోరినప్పటికీ, ఎంపీడీఓ కార్యాలయం ద్వారా పూర్తిస్థాయి సమాచారం అందలేదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణ, నిధుల ఖర్చు విషయంలో పలు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై పారదర్శకత ఉండేలా సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. సంబంధిత పనులపై సమగ్ర విచారణ చేపట్టి, అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగితే వాటిని తిరిగి రాబట్టాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో జి. శ్రీకాంత్, గోపాల్, వెంకటయ్య, సుక్కయ్య, గొర్ల శీను ఉన్నారు.

మియాపూర్ సర్కిల్-48లో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం

పెండింగ్ దరఖాస్తులు, పన్ను సేవల పరిష్కారానికి అధికారులకు ప్రత్యేక లక్ష్యాల కేటాయింపు



సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మియాపూర్ సర్కిల్-48 పరిధిలో ఆస్తి పన్ను సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, పన్నుల తనిఖీ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ఐజీఆర్ఎస్ స్లాట్ బుకింగ్‌లను పరిష్కరించి, ఆస్తి పన్ను గుర్తింపు సంఖ్య కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను సేవలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం వంటి అంశాలపై సమీక్షించారు. నవంబర్ 2026 నెలకు నిర్దేశించిన ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని అధికారులకు సూచించారు. ప్రతి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, పన్నుల తనిఖీ అధికారి, బిల్ కలెక్టర్‌కు వారి పరిధి మేరకు ప్రత్యేక లక్ష్యాలను కేటాయించారు. పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందించాల్సిన సేవల్లో జాప్యం లేకుండా చూడాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని సమావేశంలో స్పష్టం చేశారు.

రాజోలులో ఘనంగా తొలిముద్ద, అక్షరాభ్యాసం, ప్రారంభోత్సవంలో.

.సర్పంచ్ బానోత్ మంగమ్మదేవేందర్,





మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ 1, 2, 3 కేంద్రాల్లో 'తొలి ముద్ద' కార్యక్రమం, అక్షరాభ్యాసం, అంగన్‌వాడీ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే యూపీఎస్ హైస్కూల్‌ను తనిఖీ చేయడం జరిగింది.రాజోలు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రం - 1, 2, 3 లో తొలిముద్ద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించారు. మెనూ ప్రకారం ఉప్మా, గుడ్డు అందించి పిల్లలకు తొలిముద్ద పెట్టారు. పిల్లలు సంతోషంగా తిన్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపం తగ్గించడం, ఆకలితో పిల్లలు ఉండకుండా చూడటమే తొలిముద్ద పథకం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. అలాగే చిన్నారులకు పలకపై అక్షరాలు రాయడం నేర్పించారు. చదువుతో పాటు పరిశుభ్రత, మంచి అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసాన్ని ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్ తదితరులు తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, తాగునీరు, తరగతి గదుల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజోలు సర్పంచ్ బానోత్ మంగమ్మ దేవేందర్, ఉప సర్పంచ్ కుక్కు శీను, వార్డు సభ్యులు దిలీప్, పంచాయతీ కార్యదర్శి నల్ల ముఖేష్, అంగన్‌వాడీ టీచర్లు కోల రజిత, కుక్కు రామానుజమ్మ, ఇ. వెంకటమ్మ, ఆయాలు ఉపేంద్ర, సోమమ్మ, శశిరేఖ, రాజోలు గ్రామ సీనియర్ నాయకులు తక్కెళ్ళపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు లో వైభవంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 101వ జన్మదిన వేడుకలు

భక్తి పారవశ్యంలో సత్యసాయి సేవా సమితి మందిరం

నారాయణ సేవ, అన్నదానంతో

స్వామివారి సేవా సందేశం చాటిన భక్తులు







ఆమనగల్లు, నవంబర్ 23 (లోకల్ గైడ్) : భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 101వ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరంలో జన్మదిన వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి నామస్మరణలు, భజనలు, పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మందిర ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఉదయం 5.30 గంటలకు నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఉదయం 11 గంటలకు సత్యసాయి వ్రతాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించారు. నారాయణ సేవలో భాగంగా అన్నప్రసాద వితరణ చేపట్టి భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారి డోలోత్సవం, జన్మదిన కేక్ కటింగ్, మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. పత్యా నాయక్, కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మానవ సేవే మాధవ సేవ.. స్వామివారి అమూల్య సందేశంఈ సందర్భంగా భక్తులు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి అమూల్యమైన బోధనలను స్మరించుకున్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవతా విలువలే మానవ జీవితానికి మార్గదర్శకాలని స్వామివారు ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. "అందరినీ ప్రేమించండి.. అందరికీ సేవ చేయండి" అనే స్వామివారి సందేశం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆదర్శమని తెలిపారు. విద్య, వైద్యం, మంచినీరు వంటి మౌలిక అవసరాలను పేదలకు అందించడం ద్వారా మానవ సేవకు స్వామివారు కొత్త అర్థం చూపించారని గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో నిరుపేదలకు అండగా నిలవడమే స్వామివారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకల్లో అప్పం అలివేలమ్మ, తిరుపతయ్య, అప్పం భరత్, శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్, గోల్డ్ రాము, రామాచారి, నాగిళ్ల లింగం, గుర్రం సురేష్, మూర్తి, శంకర్, అల్లాజి, శ్రీశైలం, గాజుల శ్రీనివాస్, డాక్టర్ దొంతు పుల్లయ్య, దాస శ్రీనివాస్, బ్రహ్మం, దొంతు విజయలక్ష్మి, దొంతు సంధ్య, సింధు, సునీత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావం కలగలిసిన ఈ జన్మదిన వేడుకలు భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.

బాటసింగారం స్వాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసిన రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షలు

లోకల్ గైడ్ -- హైదరాబాద్ ప్రతినిధి: హైదరాబాద్ నగర శివారులోని బాటసింగారం ప్రాంతంలో ఉన్న స్వాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాలలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ఆధ్వర్యంలో నిర్వహించిన పారామెడికల్ విభాగానికి సంబంధించిన నియామక పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. భారతీయ రైల్వేలో దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను భర్తీ చేయడంలో భాగంగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహిస్తోంది. ఈ నియామక ప్రక్రియ ద్వారా మొత్తం 590 పోస్టులను భర్తీ చేయనుండగా, వాటిలో 365 పోస్టులు నర్సింగ్ సూపరింటెండెంట్ కేటగిరీకి సంబంధించినవిగా ఉన్నాయి. మిగిలిన పోస్టులు ఇతర పారామెడికల్ విభాగాలకు చెందినవి. పరీక్ష నిర్వహణలో భాగంగా ఉదయం నుంచే బాటసింగారం స్వాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాల పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.పరీక్షకు హాజరైన అభ్యర్థులకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ నిర్వహించడంతో పాటు, వారి గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్ణీత నిబంధనలను పాటించిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా హాళ్లలోకి అనుమతించారు. పరీక్షల సమయంలో ఎలాంటి సాంకేతిక అంతరాయాలు తలెత్తకుండా





కంప్యూటర్ వ్యవస్థలు, ఇతర సాంకేతిక పరికరాలను ముందుగానే పరిశీలించి సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకునే సమయం నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు అవసరమైన మార్గదర్శకాలను అందించారు. పరీక్షా కేంద్రంలో క్రమశిక్షణ, భద్రత, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారు. మరోవైపు, నవంబర్ 25న జరగనున్న తదుపరి విడత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న ఈ-కాల్ లెటర్ ప్రింటెడ్ కాపీతో పాటు, చెల్లుబాటు అయ్యే అసలు గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రానికి చేరుకునే ముందు ఈ-కాల్ లెటర్‌లో పేర్కొన్న సూచనలు, నిబంధనలను పూర్తిగా చదువుకోవాలని సూచించారు. బాటసింగారం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పరీక్షకు హాజరైనప్పటికీ, రాకపోకలకు అంతరాయం కలగకుండా స్థానిక పోలీసులు తగిన నియంత్రణ చర్యలు చేపట్టారు. దీంతో పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షలు సజావుగా కొనసాగాయి.మొత్తంగా స్వాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన రైల్వే నియామక పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అభ్యర్థులు, నిర్వాహకులు పరీక్షల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు, క్రమశిక్షణ, సమన్వయం పాటించడం ద్వారా పరీక్షా కేంద్రం విజయవంతంగా తన బాధ్యతలను నిర్వహించింది.

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి - జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా. ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (87) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ 51, ఇతర శాఖలకు 36, మొత్తం (87) దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చౌక్‌లో శాంతియుత దీక్ష చేస్తున్న అధ్యాపకురాలు తేజశ్రీ అరెస్టు-

కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యపై తాను చేసిన లైంగిక వేధింపుల ఫిర్యాదులో న్యాయం చేయాలని కోరుతూ అధ్యాపకురాలు తేజశ్రీ సోమవారం హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఆమెను పోలీసులు అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు తరలించినప్పటికీ తనకు న్యాయం జరిగే వరకు దీక్షను విరమించబోనని తేజశ్రీ తెలిపారు. ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఆల్దాస్ జానయ్య వీసీ హోదాలో కొనసాగుతుండటంతో తనకు అన్యాయం జరుగుతోందని తేజశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో 70 శాతానికి పైగా మహిళలే ఉన్నారని పేర్కొంటూ, పలువురు మహిళలు వీసీ వ్యవహారశైలి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె ఆరోపించారు. వీసీ తన పదవీ అధికారాన్ని ఉపయోగించి మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తనకు మద్దతుగా నిలిచిన వారిపై కేసులు పెట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తన ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిగేలా చూడాలని తేజశ్రీ విజ్ఞప్తి చేశారు. విచారణ పూర్తయ్యే వరకు వీసీని విధుల నుంచి తప్పించాలని, విశ్వవిద్యాలయంలో మహిళలు భయం లేకుండా తమ సమస్యలను చెప్పుకోగలిగే వాతావరణాన్ని కల్పించాలని ఆమె కోరారు.

భూముల రీసర్వే తో రైతులకు న్యాయం

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట నవంబర్ 23: భూముల రి సర్వే వల్ల రైతులకు సరైన న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం మక్తల్ మండలంలోని తిరుమలాపూర్ లో జరుగుతున్న భూముల రి సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో 120 మంది రైతులకు రీసర్వే చేశామని 450 ఎకరాలు రీసర్వే పూర్తి అయినది అని ఎమ్మార్వో తెలిపారు. ఎకరా కన్న తక్కువ ఉన్నవారు ఎంతమంది అని అడిగిన కలెక్టర్. సర్వేతో ఎంతో ఉపయోగం ఉన్నదని తెలిపారు. ఒక రైతుకు ఎనిమిది ఎకరాలు కాగా అట్టి భూమిని సర్వే చేస్తే కరెక్టుగా ఉన్నదని రైతు తెలిపారు. ముసలాయి పల్లెలో సర్వే పూర్తి అయిందని తాసిల్దార్ తెలిపారు. సర్వే వివరాలు ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పెడుతున్నట్లు అధికారులు కలెక్టర్కు తెలిపారు. పాస్ బుక్ లో ఉన్న రికార్డు ప్రకారం సర్వే చేస్తున్నారని సర్వే అయిన తర్వాత తాసిల్దార్ వెరిఫై చేస్తారన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగదని కలెక్టర్ రైతులకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే వల్ల రైతులకు శాశ్వతంగా భూ సమస్యలు ఉండవని తెలిపారు. 80 ఏళ్ల క్రితం నిర్వహించిన సర్వే వల్ల రైతులకు ఇబ్బందిగా మారడంతో ఇప్పుడు సర్వే చేస్తున్నందున ప్రతి రైతుకు డిజిటల్ మ్యాప్ సర్వే నంబర్లు వస్తాయని తెలిపారు. రైతులకు ముందే నోటీసులు అందజేసి వారి పాసుబుక్కులో ఉన్న ప్రకారంగా సర్వే చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అధికారులు సర్వే సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పది,ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట నవంబర్ 23: పదవ తరగతి, ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. సోమ వారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మాగనూరు సందర్శించి విద్యార్థుల విద్యా బోధన భోజనం తదితర అంశాలపై కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యాలయం లో కాలేజీ స్టాఫ్ ఎంతమంది ఉన్నారని అడిగారు. వాష్రూమ్స్ బాగా ఉన్నాయా సమస్యలు ఏమున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సోలార్ హీటర్స్ ఉంటే బాగా ఉంటుంది అని టీచర్స్ కోరారు. స్టోర్ రూమ్ తనిఖీ చేసి కందిపప్పు బియ్యం సరుకులు పరిశీలించారు. రెండవ సంవత్సరం బైపిసి క్లాస్ ని తనకి చేసి విద్యా ర్థుల బోధన అంశాలను పరిశీలించారు. ఆన్లైన్ క్లాసెస్ ద్వారా ఖాన్ అకా డమీ తో బాగా చదవాలని కలెక్టర్ తెలిపారు. 2అఒ ఇయర్ మీరా క్లాస్ ని తనిఖీ చేసినారు. కష్టపడి చదువుకోవాలని అన్నారు. బైపీసీ 1ర్ ఇయర్ ని తనిఖీ చేసినారు. డాక్టర్ అవ్వాలి అని కోరిన కలెక్టర్ నీట్ రాస్తే సీట్ వస్తుంది అన్నారు ఇప్పటి నుండి ప్రాక్టీస్ చేయండి అన్నారు హార్డవర్క్ చేసి చదువ లి,ఫస్ట్ ఇయర్ లో ఎంత మంది ఉన్నారు అడిగి తెలుసుకుని ఎలా ఉందని విద్యార్థులు అడిగారు. ఫుడ్ కమిటీ ఉన్నదా మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగారు. కేజీబీవీ కాంపౌండ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం బాలికల విద్య కొరకు ప్రత్యేకంగా కేజీబీవీ పాఠశాలలో కళాశాల నెలకొల్పి కోట్ల రూపాయల ఖర్చు చేసి విద్యాబోధన అందిస్తుందని ప్రతి విద్యార్థి ని బాగా చదువుకొని జీవితంలో ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి ఇంటర్ ఫలితాలలో జిల్లాలు ముందు స్థాయిలో ఉంచేందుకు విద్యార్థినులు ఉపాధ్యాయులు కష్టప డాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు అధికారులు ప్రజాప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పోలీస్ విధులపై పూర్తి అవగాహన పెంచుకోవాలి

ట్రైనీ డీఎస్పీలకు ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 23 : పోలీస్ శాఖలో శిక్షణ అనేది భవిష్యత్తులో సమర్థవంతమైన పోలీస్ అధికారులుగా ఎదగడానికి ఎంతో కీలకమని, శిక్షణలో భాగంగా ప్రతి అంశాన్ని ఆసక్తిగా నేర్చుకొని పోలీస్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ట్రైనీ డీఎస్పీలకు సూచించారు.పోలీస్ శాఖ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం నారాయణపేట జిల్లాకు కేటాయించబడిన ముగ్గురు ట్రైనీ డీఎస్పీలు 1) దైనంపల్లి ప్రవీణ్ , 2) బానోతు శ్రీనికేష్ నాయక్, 3) పూజారి అనురాగ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను మర్యాద పూర్వకంగా కలిసి 6 నెలల శిక్షణ నిమిత్తం రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారికి జిల్లాలోని వివిధ పోలీస్ విభాగాలు, వాటి విధులు, బాధ్యతలు, పోలీస్ శాఖ పనితీరు గురించి వివరించారు. శిక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ల నిర్వహణ, కేసుల నమోదు, దర్యాప్తు విధా నం, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరి ష్కారం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి నేర్చుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి విధి నిర్వహణలో చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు, పరిస్థితులకు అనుగుణంగా సమయస్ఫూర్తితో నిర్ణ యాలు తీసుకునే సామ ర్థ్యాన్నిపెంపొందించుకోవాలని తెలిపారు. శిక్షణ సమయంలో సీనియర్ పోలీస్ అధికారుల అనుభ వాలను తెలుసుకుంటూ, వారు సూచించే ప్రతి అంశా న్ని నిశితంగా పరిశీలించి ఆచరణలో నేర్చుకోవాలని అన్నారు.ప్రజలతో మర్యా దపూర్వకంగా, బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని, బాధి తుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతూ ప్రజలకు న్యాయం అందిం చాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, విశ్వాసం పెంపొందించే విధంగా విధులు నిర్వహిస్తూ, క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావంతో సమర్థ వంతమైన పోలీస్ అధికా రులుగా ఎదగాలని ట్రైనీ డీఎస్పీలకు జిల్లా ఎస్పీ సూచించారు.

ముత్యాలమ్మగూడెం విద్యార్థినుల ఘనత



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23 : ఇన్స్పైర్ అవార్డు మనక్ – రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2026. కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, ముత్యాలమ్మగూడెం విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. పదవ తరగతికి చెందిన ఎల్. నందిని ఆరవ తరగతికి చెందిన కె. తేజస్విని తమ సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పథంతో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటుకొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం పొందడం విశేష అభినందనీయం. ఈ విజయానికి విద్యార్థినుల ప్రతిభతో పాటు వారిని నిరంతరం ప్రోత్సహించి, మార్గనిర్దేశం చేసిన గైడ్ టీచర్ ఎ. రమేష్, గణిత ఉపాధ్యాయుడు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. గత 10 నుంచి 15 రోజులుగా విద్యార్థినులతో ప్రత్యేకంగా సమయం కేటాయిస్తూ, వారి ఆలోచనలకు సాంకేతిక రూపం అందించి, ప్రాజెక్టులను మెరుగుపరుస్తూ, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను, గైడ్ టీచర్ ఎ. రమేష్‌ను వివిధ జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. కోటేశ్వరి. విద్యార్థినుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, గైడ్ టీచర్ చేసిన నిరంతర కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ విజయం ఒక్క ఇద్దరు విద్యార్థినుల విజయమే కాదు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషికి, అంకితభావానికి నిదర్శనం. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో కూడా నందిని, తేజస్విని మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండ్డి

వరంగల్ బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూటి ప్రశ్న..



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్23(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ జిల్లా అభివృద్ధిపై చర్చకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరితే, ఆ అంశాన్ని పక్కదారి పట్టిస్తూ కార్పొరేటర్ గా కూడా గెలవలేని వారితో మాట్లాడించడం ఎందుకు.?వరంగల్ అభివృద్ధిపై చర్చించే దమ్ముంటే కేటీఆర్‌ను నేరుగా తీసుకురండి. అనవసరంగా ఇతరులు మధ్యలో మాట్లాడాల్సిన అవసరం లేదు.నేను వేసిన సవాల్ ఏమిటి.? మీరు మాట్లాడుతున్న అంశం ఏమిటి.? అసలు చర్చ పక్కదారి పట్టించడమే మీ ఉద్దేశమా.?రేపు సాయంత్రం 5 గంటలకే నేను వస్తాను. కేటీఆర్‌ను కూడా తీసుకురండి. వరంగల్ అభివృద్ధిపై ముఖాముఖి చర్చకు సిద్ధంగా ఉన్నాని వరంగల్ పశ్చిమ నాయిని రాజేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు.

ఘనంగా ముగిసిన మూడు రోజుల మహిళల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్..

క్రీడల్లో గెలుపోటములు సహజం..

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

విజేతగా నిజామాబాద్ జట్టు.. రన్నరప్‌గా రంగారెడ్డి జట్టు





వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,అక్టోబర్(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ హంటర్ రోడ్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ూ+ళీ×) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన మహిళల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు ఎంతో ఉత్సాహంగా, పట్టుదలతో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారిణులు అద్భుతమైన ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చివరగా జరిగిన పోటీల్లో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా, రంగారెడ్డి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, కేఆర్ నాగరాజు కె ఆర్ ఫౌండేషన్ సభ్యులు కేఆర్ దిలీప్ రాజ్– సౌమ్య , ఆసియా పారా గేమ్స్ లో స్వర్ణ పథకం, గోల్డ్ మెడల్ సాధించిన దీప్తి జీవంజీని తో కలిసి విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి క్రీడాకారిణులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థినుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నేటి విద్యార్థినులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు దృష్టి సారించాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడా ప్రతిభకు కొదవలేదని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. మూడు రోజుల పాటు టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, క్రీడా ఉపాధ్యాయులు, కోచ్‌లు, సహకరించిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే అభినందించారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్ల క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, ూ+ళీ× ప్రతినిధులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా లక్ష్యం -- సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



ఖమ్మం , నవంబర్,23: లోకల్ గైడ్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించేందుకు కృషి చేస్తోందని ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ రోజు ఖమ్మం నగరంలోని 7వ,9వ, మరియు 12వ డివిజన్లలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కేంద్రాలను ఆయన సందర్శించి, ప్రజల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.– అనంతరం ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించారు.– పలు డివిజన్లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మరియు పెన్షన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ కామర్తపు మురళి , సేవాదళ్ అధ్యక్షులు గౌస్, పాలకుర్తి నాగేశ్వరరావు, చంద్ర శశి,తాళ్లూరి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు చింతల ఉపేంధర్, రవికుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, సంబంధిత వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా అంబేద్కర్ భవనం...

పట్టించుకోని ఎమ్మెల్యే..

నేతకాని సంక్షేమ సంఘం..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదిక పక్కన నిర్మించదలచిన అంబేద్కర్ భవనం నిర్మించాలని నేతకాని సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం వారు అంబేద్కర్ భవనం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మొదటి విడతగా1కోటి నిధులు మంజూరు చేయగా ఆ నిధులతో పనులు జరిగి 2వ విడత 2023లో 3కోట్ల రూపాయలు మంజూరు చేశారు.ప్రభుత్వం మారిన తర్వాత అప్పుడు మంజూరైన నిధులతో ఇప్పటి వరకు భవనానికి ఎలాంటి పురోగతి పనులు చేపట్టకపోవడంతో ఈ భవన సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 3సంవత్సరాల క్రితం మంజూరైన నిధులను ఇప్పటివరకు ఖర్చు చేయకపోవడానికి కారణమేంటో తెలపాలని డిమాండ్ చేశారు.దళితుల ఓట్లతో గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గ దళితులకు బహిర్గతం చేయాలన్నారు.తక్షణమే ఆ 3 కోట్ల నిధులతో భవన పనులను పూర్తి చేసి దళితులకు అందుబాటులోకి తీసుకురావాలని లేనిపక్షంలో రానున్న కాలంలో నియోజకవర్గ దళితులందరం ఏకమై ఉద్యమిస్తామని,అవసరమైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నేతకాని సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి గోళ్ళ రాయమల్లు,స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నర్సయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలాలి నర్సయ్య,సెక్రెటరీ గోమాస రాజం,ఉపాధ్యక్షుడు జాడి రాంచందర్,నాయకులు రామటెంకి వాసుదేవ్,బెడ్డల విజయ్,జాడి పోశం,రత్నం సోమయ్య,బెడ్డల మహేందర్,గోమాస జువ్వాజీ,డోలి గోపాల్,దుర్గం సురేష్,గోమాస వినోద్ కుమార్,కామెర రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం రోడ్ ఎక్కినజర్నలిస్టుల ఉద్యమం

టీజేఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

టియుడబ్ల్యూజే, టిజేఎఫ్ కు మద్దతు తెలిపిన సబ్బండ వర్గాలు

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వాలి...

420 హామీలతో గద్దెనెక్కి మోసం చేస్తే ఊరుకునేదిలేదు

టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) సంతకాల సేకరణ ఉద్యమంలో

బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫైర్

ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద టీజేఎఫ్ నిరసనకు అనూహ్య స్పందన

వందలాదిగా తరలివచ్చిన ఖమ్మం నగర ప్రముఖులు





ఖమ్మం , నవంబర్ 23: లోకల్ గైడ్ బ్యూరో : రాష్ట్రంలోని అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకూ ఇంటి స్థలం దక్కేవరకూ బీఆర్ ఎస్ అండగా ఉంటుందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి ఖమ్మంలో గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం కేటాయించిన 23.2 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు పంపిణీ చేయాలనీ, లేకపోతే తాము జర్నలిస్టుల ఉద్యమంలో కలిసి పోరాడుతామని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ



రాజ్యసభ ఫ్లోర్‌లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులుండి కూడా వెయ్యి మంది ఉన్న జర్నలిస్టులకు న్యాయబద్ధంగా దక్కాల్సిన ఇండ్ల స్థలాలను పంపిణీ చేయడంలో తాత్సారం చేయడం సరికాదన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన ప్రతీ జర్నలిస్టుకూ గత ప్రభుత్వం కేటాయించిన భూమిని పంపిణీ చేయాలంటూ టీయూ డబ్ల్యూజే(టీజేఎఫ్) సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వయంగా వచ్చి మద్దతు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ...అమరవీరుల స్తూపం సాక్షింగా ఆందోళన చేస్తున్న టీయుూ డబ్ల్యూజే(టీజేఎఫ్) ఉద్యమం పూర్తిగా చట్టబద్ధమైంది, న్యాయమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లు అవుతున్నా జర్నలిస్టులకు ఇస్తానన్న భూమిని ఇవ్వకుండా మోసం చేయడం ఎంతవరకు న్యాయమో ముగ్గురు మంత్రులు గుర్తించాలన్నారు. 2023 జనవరి 19న ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు సంబంధించిన జీఓ తీసుకురావడంలో నాడు మంత్రి కేటీఆర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి జీఓ రద్దుకాకుండా చేశామని ఎంపీ గుర్తుచేశారు. ఆ జీఓ ఫలితంగానే స్థల సేకరణ పూర్తయిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వాలి... 420 హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ చివరికి జర్నలిస్టులకు ఇస్తానన్న ఇండ్ల స్థలం పంపిణీ చేయడంలో జర్నలిస్టులను కూడా మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1800మంది జర్నలిస్టులు ఉన్నారనీ, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 44వేల మంది జర్నలిస్టులున్నారనీ వారందరికీ ఒకొక్కరికి 150 గజాల స్థలం ఇచ్చినా మొత్తం కలిపి 1375 ఎకరాలు కేటాయించి పంపిణీ చేస్తే సరిపోతుందన్నారు. అదికూడా దశలవారీగా ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయిస్తే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులకు 2023 జనవరి 19న జీఓ నెంబర్ 147 ద్వారా కేటాయించిన భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పంపిణీ చేయడంలేదో సమాధానం చెప్పాలని ఎంపీ వద్దిరాజు ప్రశ్నించారు. బీఆరఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్‌గా జర్నలిస్టులకు ఇండ్ల స్థలం దక్కేవరకూ పోరాడుతానని అన్నారు.

ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి..

టీయూ డబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ..జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇకనైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని కోరారు. ఇండ్ల స్థలాలు దక్కేవరకూ దశలవారీ పోరాటాలు కొనసాగుతాయని వారు అన్నారు.

టీజేఎఫ్ నిరసనకు అనూహ్య స్పందన..

ఖమ్మంలో సోమవారం టీజేఎఫ్ నిర్వహించిన సంతకాల సేకరణ ఉద్యమానికి జిల్లా కేంద్రంలో అనూహ్య స్పందన లభించింది. ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖుల నుండి అనూహ్య స్పందన లభించింది. ముఖ్యంగా న్యాయవాదులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, వైద్యులు, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న ఆందోళనలు న్యాయమైన డిమాండ్లు అని వారు అన్నారు. టీజేఎఫ్‌కు తమ సంపూర్ణమైన మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వర రావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీ ఎన్ జీ ఓ స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాస్, బుల్లెట్ శ్రీను, హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మహిళా నాయకురాలు కోమలి, హై కోర్టు న్యాయవాది నలమాస కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా గోంగూర వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యూరో వైద్యులు డా. జీ వీ మురళి, సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్ అధినేత డా జంగాల సునీల్ కుమార్, సీసీఏ ప్రతినిధులు స్పర్శ భాస్కర్, దేవిరెడ్డి విజయ్, డా.బీఆర్ అంబేద్కర్ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్, పీడీఎస్‌యూ నేతలు మస్తాన్, లక్ష్మణ్, పీవైఎల్ నేతలు భరత్, కార్మిక సంఘాల నేతలు మోహన్‌రావు, బీఆర్ ఎస్ నేత గౌస్ పాషా, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మేరుగు వెంకటరమణ, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమర గాని వెంకన్న గౌడ్, మాలమహానాడు రాష్ట్రనాయకులు , బానోత్ భద్రూనాయక్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నరేందర్, జంపాల ఈశ్వర్, టీయూసిఐ నేత రామయ్య, గాయకుడు రాము, జర్నలిస్టు యూనియన్ జిల్లా నాయకుడు కల్యాణ్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు ,రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు జి. ప్రశాంత్‌రెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, కలువకొలను హరీశ్, దుంపల భాస్కర్, రాజ్ న్యూస్ ఉపేందర్,మందుల ఉపేందర్, , శ్రీధర్ శర్మ, వీ5 కేవీ, మోహన్, ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవపు కోటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కరీష అశోక్, కల్యాణ్, సాయి, సంపత్, నాగేశ్వరరావు, మీడియా ఇన్చార్జి తిరుపతిరావు,సుధాకర్,సతీష్, కెమెరామెన్ల సంఘం నాయకులు రాజు, నాగరాజు, జక్కుల వెంకటరమణ, ఆర్ టి వి శేఖర్, నాగేశ్వరరావు, సతీష్, ముత్యాల కోటేశ్వరరావు,పానకాలరావు, జీవన్ రెడ్డి ,పులి శీను, ఉత్కంఠం శ్రీనివాస్, రేపాక యాదగిరి, హుస్సేన్, బోనగిరి యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు కూరపాటి నరేష్, రామకృష్ణ, నాగ శేఖర్ ,నాగేశ్వరరావు,ఐ ఎన్ బి రమేష్ , కెమెరామెన్ శ్రీనివాస్ ,పొదిలి నర్సింహారావు, పాశం వెంకటేశ్వర్లు, మహిళా జర్నలిస్టులు రోజా, కిరణ్మయి, మాధవి, శ్రీదేవి, సంగమేశ్వర ప్రసాద్, మగినం శివకృష్ణ, గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, రవి, లింగయ్య, శంకర్ , వెంకన్న, శ్రీను బృందం తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయ నిరాశకు నిదర్శనం...

ప్రజా ప్రభుత్వంపై అసత్య ప్రచారం మానుకోవాలి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్23(లోకల్ గైడ్ న్యూస్) : అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు ప్రజలపై ప్రేమ పుట్టుకొచ్చిందా.?ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.హనుమకొండలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన జన చైతన్య సభలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,కేఆర్ నాగరాజు తీవ్రంగా ఖండించారు. హన్మకొండ డీసీసీ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ గుండు సుధారాణి తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. కేటీఆర్ మాటలు చూస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టడం సరికాదు. పదేళ్ల అధికారంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై మాట్లాడే ముందు తమ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు.? ఎంతమంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించారు.? రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలు, దళితబంధు ఎవరికి ఇచ్చారో... ఎంతవరకు నెరవేర్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు దాచుకోవడం, దోచుకోవడమే కాకుండా ప్రజల సొమ్ముతో గెస్ట్ హౌస్ నిర్మించుకున్నారని మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఎగతాళి చేయడం కేటీఆర్ అవగాహనలేమికి నిదర్శనమని, మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటి కలను సాకారం చేస్తోందని తెలిపారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని వివరించారు. వరంగల్ నగరాన్ని ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తానని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, అధికారం లో ఉన్న పదేళ్లలో వరంగల్ నగరాన్ని ఎందుకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కేసీఆర్ 2028లో ముఖ్యమంత్రి అవుతారని, 500 రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని, ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ ప్రజా పాలనను బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం ప్రతిపక్షాల హక్కు అయినప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక సూచనలు చేయాలని, అభివృద్ధికి సహకరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం చెబుతాయని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ , ఏనుమాముల మార్కెట్ చైర్మన్ ప్రియాంక-అనిల్ , జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సిలువేరు శ్రీనివాస్ , ఆరేపల్లి పాక్స్ మాజీ చైర్మన్ బుద్దే పెద్దన్న , ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తుల రవి , సీనియర్ నాయకులు విసం సురేందర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, చైర్మన్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ మధిర, అత్కూరు,

నవంబర్,23: లోకల్ గైడ్: అత్కూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ పథకాన్ని,ఖమ్మం పాటి స్వాతి జగన్ గార్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవితం భీమ పథకం నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఖమ్మం పాటి స్వాతి జగన్ ఉప సర్పంచ్ మీసుగు శంకర్ రావు , వార్డు మెంబర్లు పంచాయితీ సెక్రటరీ భాస్కర్ రావు , ఐకెపి వివో ఏలు అంగన్వాడి టీచర్ , గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

బంజారా కుటుంబాలు వేలాదిగా తరలివచ్చి కార్తిక వన సమారాధనను విజయవంతం చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన కార్యదర్శి భుక్యా శోభన్ నాయక్



ఖమ్మం : లోకల్ గైడ్ : జిల్లా కేంద్రంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం కార్తిక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ వేడుకలలో జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది బంజారా కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . అదేవిధంగా మాజీ మంత్రులు , ఎమ్మెల్సీలు , మాజీ ఎమ్మెల్యేలు వివిధ పార్టీల ఉద్యోగ సంఘాల కుల సంఘాల జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు . అనవార్య కార్యక్రమాల వల్ల రాలేకపోయిన వారు వారి సందేశాలను ఫోను ద్వారా పంపించినారు . ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించిన వారందరికీ పేరుపేరునా వనభోజన కమిటీ తరపున మరియు వనభోజన నిర్వహణ కమిటీ తరపున కన్వీనర్ పోరిక లచ్చి రామ్ నాయక్ , భూక్యా మంగ్యా నాయక్ , రామారావు , కోశాధికారి మంగీలాల్ జాదవ్ , గంగావత్ రమేష్ , కార్యదర్శి భూక్య శోభన్ నాయక్ , భూక్యచంద్రు నాయక్ , తిరుపతి నాయక్ , మూడు బాల్ సింగ్ నాయక్ , ధరం సోత్ చక్రవర్తి తదితరులు అందరూ కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు .

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండెన్న

అసలు నిందితులను వదిలి చిరుద్యోగులను అరెస్టు చేశారు.

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి మండలంలో నకిలీ డెత్ సర్టిఫికెట్ల మంజూరు వెనుక ఉన్న అసలు కాంగ్రెస్ నాయకులను వదిలేసి చిన్న ఉద్యోగులపై చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్,పోలీసులు,సంబంధిత అధికారులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి కాంగ్రెస్ నాయకులను రక్షిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు.సోమవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్రమ అరెస్ట్ అయిన వారు బహిరంగంగానే నకిలీ డెత్ సర్టిఫికెట్ల ముఠా పేరు తెలుపుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లనే భూకబ్జాలు,నకిలీ ధ్రువీకరణ పత్రాలు,అక్రమ,అసాంఘిక కార్యకలాపాలు అనునిత్యం జరుగుతన్నాయని ఆరోపించారు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే జరుగుతున్నందున మౌనంగా ఉన్నారని తెలిపారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని,ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో ఉండేది కేవలం ఇంకా 2సంవత్సరాలు మాత్రమే అని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులు నకిలీ డెత్ సర్టిఫికెట్ల వెనుక ఉన్న ముఠాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో రానున్న కాలంలో జరిగేదానికి వారే బాధ్యులు అవుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా....

ప్రతి ఇంటికి అండగా ఇందిరమ్మ జీవిత బీమా పథకం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి కుటుంబానికి ఒక భరోసా అని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23,54,55,56,57డివిజన్లలో 5లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని నిర్వహించి,అర్హులైన లబ్ధిదారుల నుండి 5లక్షల కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి,ఆన్లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.మంచిర్యాల కార్పొరేషన్ ను 925కోట్లతో రూపాయలతో అభివృద్ధి పథంలో పయనించేలా ముందుకు సాగిస్తామన్నారు.ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ లు కూడా ఇస్తున్నామని తెలిపారు.త్వరలోనే రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతుల అందింపు విస్తృతంగా జరగనుందని,మంచిర్యాలలో గర్వించదగ్గ పాలన చేస్తున్నామని,దాంట్లో భాగంగా 350కోట్లతో ఐబీ చౌరస్తాలో 650పడకల ఆసుపత్రి,11కోట్లతో మహాప్రస్థానం,78కోట్లతో అండర్ డ్రైనేజ్ విద్యుత్ ఆధునికరణ పనులు,6.19కోట్లతో మంచిర్యాల మున్సిపల్ పరిధిలో ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లను తరలించడం,కొత్త విద్యుత్ లైన్లను విస్తరించడం10కోట్ల 50లక్షలతో విశ్వనాథ ఆలయం,20కోట్లతో నూతన బస్టాండ్,120కోట్లతో గూడెం సత్యనారాయణ స్వామి దేవాలయం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంచిర్యాల అభివృద్ధి రాష్ట్రంలో గర్వించే స్థాయికి దేశంలో నెంబర్ వన్ గా ఉండాలని చిత్తశుద్ధి సంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,పూదరి తిరుపతి,మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత,కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే లో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,సర్వే ల్యాండ్ ఎడి శ్రీనివాస్ లతో కలిసి సర్వేయేర్లకు రోవర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కొరకు ప్రభుత్వం రీ సర్వే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు.భూ రీసర్వే చేపట్టే సమయంలో పాత రెవెన్యూ రికార్డులు,పహాణీలు,సెత్వార్,టిప్పన్,ఎఫ్ఎంబి,గ్రామ నక్షాలు,సర్వే నంబర్లు,భూముల విస్తీర్ణం,సబ్ డివిజన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని,రికార్డులలో ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులతో సరిపోల్చుకుంటు సర్వే నిర్వహించాలని తెలిపారు.భూ రీసర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్,రోవర్లు,జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్,క్యూ జిఐఎస్ వంటి సాంకేతిక పద్ధతుల ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని తెలిపారు.భూ రీసర్వే అనేది కేవలం భూముల కొలతలకు సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని,భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ప్రతి భూ యజమానికి భద్రమైన హక్కులు కల్పించే కీలక కార్యక్రమమని,అధికారులు బాధ్యతాయుతంగా,పారదర్శకంగా,సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం మండల సర్వేయర్లకు ప్రభుత్వం జారీ చేసిన 14రోవర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్సుకు దారి ఇవ్వండి- ఆసుపత్రులకు సైబరాబాద్ పోలీస్ పిలుపు

సైబరాబాద్ మూవ్స్ 2026లో 'హాస్పిటల్ హెడ్స్ కనెక్ట్'

- ఓపీ టైమింగ్స్ మార్పు, గ్రీన్ సైబరాబాద్ డేపై చర్చ

సైబరాబాద్, నవంబర్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో అంబులెన్సులు సైతం గమ్యం చేరలేకపోతున్నాయని, దీనికి ఆసుపత్రులు కూడా బాధ్యతగా ముందుకు రావాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ పిలుపునిచ్చారు. సైబరాబాద్ మూవ్స్ 2026లో భాగంగా సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో జరిగిన 'హాస్పిటల్ హెడ్స్ కనెక్ట్' సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనాలు పెరుగుతున్నంత వేగంగా రోడ్లు పెరగడం లేదని, రోడ్లు వెడల్పు చేయడం ఒక్కటే పరిష్కారం కాదని స్పష్టం చేశారు. అత్యవసర వాహనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, పని వేళలు మార్చుకోవడం, సొంత వాహనాల వాడకం తగ్గించడం ద్వారానే రద్దీ తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్సీ సీఈఓ నవీద్ ఆలం ఖాన్ మాట్లాడుతూ.. సైబరాబాద్‌లో రోజుకు 25 లక్షల వాహనాలు తిరుగుతున్నాయని, ప్రతిరోజూ 2,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని వెల్లడించారు. కన్వర్జెన్స్ సెంటర్, కూడళ్ల అభివృద్ధి, కాంట్రాక్టో బిఆర్ టిఎస్ కారిడార్ వంటి చర్యలతో ట్రాఫిక్‌ను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. శ్రీనివాస్ ఆలవిల్లి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రతి వారం సుమారు ఐదుగురు పాదచారులు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రులు ఓపీ సమయాలను విడతలవారీగా మార్చాలని, ప్రజా రవాణాను ప్రోత్సహించాలని సూచించారు. డీసీపీలు డాక్టర్ ఎస్. రవికుమార్, శేషాద్రిణి రెడ్డి, రతిరాజ్, డాక్టర్ టి.అన్నపూర్ణ, శ్రీనివాస్, డాక్టర్ విశ్వనాథ్ గెల్లా తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆసుపత్రుల ప్రతినిధులు ఓపీ టైమింగ్స్‌లో మార్పు, వారాంతపు వైద్య సేవలు, ప్రజా రవాణాకు ప్రోత్సాహం, వారానికి ఒక రోజు 'గ్రీన్ సైబరాబాద్ డే', కార్‌పూలింగ్, ట్రాఫిక్ మార్షల్స్ నియామకం వంటి సూచనలు చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి, నిర్ణయాలను కార్యాచరణగా మార్చాలని నిర్ణయించారు.

కేటీఆర్ దమ్ముంటే వరంగల్ పశ్చిమలో పోటీ చేయ్..

వరంగల్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా. .

కేటీఆర్‌కు నాయిని సవాల్...

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్23(లోకల్ గైడ్ న్యూస్) : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పులపాలు.. అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారు.. కాళోజీ కళాక్షేత్రం నుంచి విమానాశ్రయం వరకు గత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో బయటపెట్టిన ఎమ్మెల్యే నాయిని...బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (డీసీసీ భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ వంద అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రజలు వందసార్లు ముక్కు నేలకు రాసినా ఆయనను క్షమించే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన కొబ్బరికాయలు కొట్టడం, శిలాఫలకాలు వేయడానికే పరిమితమైందని, నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆ పార్టీని ఎందుకు ఓడించేవారని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోందని తెలిపారు. ఇందుకు కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.20 కోట్లతో పిల్లర్లు, స్లాబ్ పనులు చేపట్టి నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిందని, నిర్మాణ నాణ్యతపై ఎన్ఐటీ నిపుణులతో పరిశీలన చేయించాల్సి వచ్చిందని వివరించారు. భవనం పటిష్టత కోసం మరో రూ.10 కోట్లు కేటాయించినప్పటికీ ఆ నిధుల వినియోగంపై అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంబంధిత శాఖలతో సమీక్షలు నిర్వహించి, కుడా, పర్యాటక శాఖల సమన్వయంతో కాళాక్షేత్రం పనులను ముందుకు తీసుకెళ్లామని, సుమారు రూ.80 కోట్ల నిధులు సమకూర్చి పనులు చేపట్టామని వివరించారు. గతంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అదేవిధంగా రింగ్ రోడ్డు పేరుతో గత ప్రభుత్వం



హడావుడి చేసి, శంకుస్థాపనలు చేసినప్పటికీ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన జీవోనే రద్దయిందని విమర్శించారు. వరంగల్ విమానాశ్రయానికి గతంలో 696 ఎకరాల 14 గుంటల భూమి మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 253 ఎకరాల భూమిని సేకరించిందని, ఇందుకోసం రూ.205 కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ పనులు చేపట్టామని, నాలుగు అంగుళాల పైపుల స్థానంలో ఎనిమిది అంగుళాల పైపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పనులు ప్రారంభమయ్యాయని, యూనివర్సిటీ పరిసరాల్లోనూ పైపులైన్లు చేరుకున్నాయని వివరించారు. పాలిటెక్నిక్, ఐటీఐ, మడవీధుల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించినట్లు తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తి ఆధారాలు, జీవోలు, నిధుల కేటాయింపులతో బహిరంగ చర్చకు తాను సిద్ధమని నాయిని సవాల్ విసిరారు. హనుమకొండ చౌరస్తాలోనే చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులను కోరారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులు తీసుకొచ్చింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోందో ప్రజల సమక్షంలో వివరిస్తానన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని, అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ప్రజల తీర్పును ఎందుకు ఎదుర్కోలేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.మాస్టర్ ప్లాన్‌ను సైతం సక్రమంగా అమలు చేయలేని గత పాలకులు ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. అభివృద్ధి పేరుతో గతంలో ప్రాజెక్టులను ప్రారంభించి, వాటిని అసంపూర్తిగా వదిలేసి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందన్నారు.బీఆర్ఎస్ నాయకులు గతంలో ఇచ్చిన హామీలు, ప్రారంభించిన ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత పరిస్థితిని ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శిలాఫలకాలకే పరిమితమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేస్తూ వరంగల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మీ హయాంలో జరిగిన అభివృద్ధిపై మీకు నమ్మకం ఉంటే కేటీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేయాలని సవాల్ విసిరారు ఎమ్మెల్యే నాయిని.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించలేకపోయారని విమర్శించారు. నిరుపయోగంగా, శిథిలావస్థకు చేరిన ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందజేస్తోందన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థపై సరైన సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.మహిళల సమస్యలను పరిష్కరించలేని బీఆర్ఎస్ నాయకులు మహిళా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. పదేళ్లలో తెలంగాణను సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కేసీఆర్, మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి అదే పరిస్థితి ఎదురవుతుందని విమర్శించారు.వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో కీలక ముందడుగు వేసిందని, టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, స్థల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని వెల్లడించారు. కాళోజీ కళాక్షేత్రం రెండో అంతస్తులను కమర్షియల్ కాంప్లెక్స్‌కు అద్దెకు ఇచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవోలు జారీ చేసిందని గుర్తుచేశారు. అప్పుల తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో ఖఖణాూ చైర్మన్ గుండు సుధారాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, హనుమకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి,ఎస్ టి ల సంక్షేమం,సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల ప్రజలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు వారి సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్టి అఘాయిత్యాల నిరోధక జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి డిసిపి ఎ భాస్కర్,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఎసిపి లు,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి,కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎస్సి,ఎస్టి లపై అఘాయిత్యాల నిరోధక చట్టం1989,సవరణ చట్టం 2015 నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.అఘాయిత్యాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలని,విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నమోదైన కేసులలో బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం మంజూరు చేయాలని,పరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలని తెలిపారు.బాధిత కుటుంబాలకు అవసరమైన న్యాయ సహాయం,వైద్య సహాయం,భద్రత,పునరావాస సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ఆయా శాఖలలో పని చేస్తున్న ఎస్సి,ఎస్టి ఉద్యోగుల సర్వీస్ సంబంధిత సమస్యలు, పదోన్నతులు, సీనియారిటీ, బదిలీలు, ఖాళీల భర్తీ, రిజర్వేషన్ల అమలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి,నిబంధనల ప్రకారం పరిష్కారమయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ప్రతి శాఖలో ఎస్సి,ఎస్టి రిజర్వేషన్ల అమలు తీరును సమీక్షిస్తు,ఉద్యోగుల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిష్కరించిన సమస్యలు,పెండింగ్‌లో ఉన్న అంశాల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు నివేదించాలని లైజనింగ్ అధికారులను ఆదేశించారు.ఎస్సి,ఎస్టి లకు సంబంధించిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.భూముల హక్కులు,భూ రికార్డులు,ఆక్రమణలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్సి,ఎస్టి కాలనీలు,ఆవాస ప్రాంతాలలో రహదారుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని,అవసరమైన చోట సిసి రోడ్లు నిర్మించాలని,ఇప్పటికే ఉన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.కాలనీలలో మురుగునీటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని,పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత పంచాయతీరాజ్,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని, త్రాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్, భోజనం, పడకలు తదితర సౌకర్యాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు వసతి గృహాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.వసతి గృహాల పరిసరాలలో విద్యార్థుల ఆరోగ్యం,భద్రతకు భంగం కలిగించే విధంగా వైన్ షాపులు,పాన్ డబ్బాలు ఏర్పాటు కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే ఉన్న దుకాణాల విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని,వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా,సురక్షితంగా ఉంచాలని తెలిపారు.ఎస్సి,ఎస్టి వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,విద్య,ఉపాధి,ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో కుల వివక్ష,అంటరానితనం,సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సంబంధిత శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని తెలిపారు.ఎస్సి,ఎస్టి వర్గాల సంక్షేమం,అభివృద్ధి,హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి,ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ,చిలుక రాజనర్సు,బెక్కం రాజారావు,దుర్గం ఎల్లయ్య,పెద్ది రాజన్న,పోలీసు,రెవెన్యూ,సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ,పంచాయతీరాజ్,రహదారులు,భవనాల శాఖల అధికారులు,వివిధ శాఖల లైజనింగ్ అధికారులు,జిల్లా స్థాయి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా.. రెండు లారీలు పట్టివేత

125 టన్నుల ఇసుక స్వాధీనం, చౌటుప్పల్ లో గనుల శాఖ తనిఖీలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 23 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను గనులు, భూగర్భ వనరుల శాఖ అధికారులు పట్టుకున్నారు. రెండు లారీలలో కలిపి మొత్తం 125.260 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు గుర్తించారు. గనులు, భూగర్భ వనరుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. రాఘవరెడ్డి, సాంకేతిక సిబ్బంది రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో పంతంగి టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించగా, రాజమండ్రి నుంచి హైదరాబాద్ కు చెల్లుబాటు అయ్యే వే బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టీఎస్ 30 టి ఎ-5213 నంబరు గల లారీని గుర్తించారు. లారీలో 61.130 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంది.లారీ డ్రైవర్ కర్నాటి రమేష్, తండ్రి నర్సింహ, వయస్సు 27, కొండాపురం గ్రామం, చందూరు మండలం నివాసి. లారీ యజమాని కర్నాటి మణికుమార్, తండ్రి శ్రీనివాస్, వయస్సు 25, పుట్టపాక గ్రామం, నారాయణపూర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా నివాసి. అంకిరెడ్డి గూడెం గ్రామ సమీపంలోని దివీస్ కంపెనీ వద్ద తనిఖీలు నిర్వహించగా, రాజమండ్రి నుంచి హైదరాబాద్ కు వే బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టి జి 07 డబ్ల్యూ-3849 నంబరు గల లారీని గుర్తించారు. లారీలో 64.130 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంది. అదే రోజు జరిగిన రెండో సంఘటనలారీ డ్రైవర్ బొమ్మర గోని బాల సిద్ధార్థ, తండ్రి సైదులు, వయస్సు 20, వాయిలపల్లి గ్రామం, నారాయణపూర్ మండలం నివాసి. క్లీనర్ దామెర హనుమాన్, తండ్రి నర్సింహ, వయస్సు 21, షిర్దాపల్లి గ్రామం, చందూరు మండలం, నల్గొండ జిల్లా నివాసి. లారీ యజమాని బండమీది స్వామి, సాయగోనిగూడెం గ్రామం, నారాయణపూర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా నివాసి. వే బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన గనుల శాఖ అధికారులు రెండు లారీలను తదుపరి చర్యల నిమిత్తం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. సంబంధిత శాఖ అధికారుల ఫిర్యాదుల మేరకు చౌటుప్పల్ పోలీసులు తదుపరి చట్టపరమైన చ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రంగారెడ్డి

కాంగ్రెస్ లో చేరిన అచ్చులాపూర్ యువకులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గంలోని అచ్చులాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు అచ్చులాపూర్ గ్రామ సర్పంచ్ మారిశెట్టి ప్రవంతి సూచనల మేరకు,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ లో వారిలో అచ్చులాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరి విష్ణు,పుప్పాల శ్రీనివాస్,మామిడి సాయికుమార్,గట్టు శ్రీనివాస్,నమిలికొండ రమాశంకర్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ గద్దం జగన్నాథం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు,మాజీ జెడ్పీటీసీ బండి పోశం,వార్డు సభ్యులు దాగం పోచయ్య,పాపయ్య,ఐఎన్టీయూసీ నాయకులు పొట్లపల్లి రాజశేఖర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్,యువ నాయకులు మారిశెట్టి శ్రీనివాస్,అడువాల సతీష్,చీరల కళ్యాణ్,ఐలి మహేష్,కన్ని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పురపాలిక కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడిగా: చింతకింది గణేష్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 23 (లోకల్ గైడ్): చౌటుప్పల్ పురపాలిక కాంగ్రెస్ ఆధ్వర్యంలో, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు, జిల్లా కాంగ్రెస్ సంఘం ఆదేశాల మేరకు, పురపాలిక కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 19వ వార్డు నూతన వార్డు సంఘం, ఓటు కేంద్ర సంఘాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడిగా చింతకింది గణేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వార్డులో నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, పురపాలిక కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ పురపాలిక వ్యాప్తంగా వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామిగా ఉంటూ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిల్లలమర్రి మధుసూదన్, వ్యవసాయ మార్కెట్ సంఘం సంచాలకులు పబ్బు శ్రీకాంత్ గౌడ్, పురపాలిక సంఘం సభ్యులు ఇప్ప వెంకటేశం, ఎర్రగోని లింగస్వామి యాదవ్, సామకూర యాదయ్య, వర్కాల వెంకటకుమార్, సయ్యద్ నవాయుద్దీన్, భత్తుల రాజు, మునుకుంట్ల శేఖర్ వర్కాలరాము, డాకోజు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

కాసర్ల తీరుతో కాంగ్రెస్ లో వర్గపోరు : వర్కాల రాము గౌడ్



చౌటుప్పల్ నవంబర్ 23 (లోకల్ గైడ్) :కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఏర్పాటు చేసే వార్డు కమిటీలలో సమన్వయ లోపం ఉందని, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి అనుకూలంగా ఉన్న వారిని వార్డు అధ్యక్షునిగా ఎన్ను కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల రాము గౌడ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కాసర్ల శ్రీనివాసరెడ్డి తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు అయినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఏర్పడుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే మున్సిపాలిటీలో పార్టీ మరింత బలహీన పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం 19 వ వార్డులో జరిగిన వార్డు కమిటీ ఎన్నికలో తనకు ఎక్కువమంది మద్దతు తెలిపి నప్పటికీ తనను కాదని కాదని మరో వ్యక్తిని ఎన్ను కున్నట్లు తెలిపారు. ఈ విధంగా కపట వైఖరిగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధ్యక్షుడిని వెంటనే అధ్యక్ష పదవి నుండి తొలగించాలని పార్టీ పెద్దలకు పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

క్రీడల్లో రాణిస్తే వ్యక్తిగత గుర్తింపు లభిస్తుంది

ఆల్ఫోర్స్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి , సిఐ రంజిత్ రావు



పెద్దపల్లి జిల్లా నవంబర్ 23 (లోకల్ గైడ్) : క్రీడారంగంలో రాణిస్తే వ్యక్తిగతంగా గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు అభిప్రాయపడ్డారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు . పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతని ఇవ్వాలని క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు అభివృద్ధి చేస్తాయన్నారు, క్రీడల్లో గెలుపోవటములను సమానంగా తీసుకోవాలన్నారు. ముందుగా విద్యార్థులచే వందనం స్వీకరించిన అనంతరం అతిథులు క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలనుప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ , సీనియర్ క్రీడాకారుడు గాజుల రాజమల్లు తో పాటు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..ఇంకా 500 రోజులే

2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం: కేటీఆర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్(లోకల్ గైడ్ న్యూస్) : కాంగ్రెస్ పాలనలో అవినీతి ఎన్నో తలలతో విజృంభిస్తోంది.. పారిశ్రామికవేత్తల తలపై తుపాకీ పెట్టి వసూళ్లు. రేవంత్ రెడ్డి, పొంగులేటి బిడ్డల వ్యాపారాల కోసమే ఇంటర్మీడియట్ రద్దు కుట్ర.పెన్షన్లు పెంచకపోగా 4.71 లక్షల మందికి కోత.. ఇదేనా ప్రజాపాలన.మహిళలకు రూ.85,500 బాకీ..ఇతర హామీలతో కలిపి రూ.1.50 లక్షలు చెల్లించాలి.వరంగల్‌లో మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం సున్నా..అభివృద్ధి గుండుసున్నా. కేసీఆర్ హయాంలో ఆరు మెడికల్ కాలేజీలు.. ఐటీ, టెక్స్‌టైల్ పరిశ్రమలు.90 శాతం పూర్తైన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తి చేయలేని కాంగ్రెస్ ఫ్యూచర్ సిటీ పై కాదు.. ఫ్యూచర్ ఉన్న సిటీ వరంగల్ పై దృష్టి పెట్టండి.ఎమ్మెల్సీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి.కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, ఇంకా 500 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, 2028లో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ కాకతీయ డిగ్రీ కళాశాల (కేడీసీ) గ్రౌండ్‌లో జరిగిన జనచైతన్య సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చిన ఈ సభలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి అవినీతి, కమీషన్ల దందాకు ప్రాధాన్యత ఇస్తోందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. వరంగల్‌లో మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం సున్నా.. అభివృద్ధి గుండుసున్నా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఎన్నో తలలతో విజృంభిస్తోంది అని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి ఏ స్థాయిలో పెరిగిపోయిందో కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలే వెల్లడిస్తున్నాయని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వసూళ్లు జరుగుతున్నాయని చెబుతుంటే, మరో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పనులు జరగాలంటే 20 శాతం కమీషన్ ఇవ్వాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారని గుర్తుచేశారు. పారిశ్రామికవేత్తల తలపై తుపాకీ పెట్టి ముఖ్యమంత్రి సోదరులు వందల కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని అన్నారు.మంచిరేవులలో దేవాలయాల భూములకు సంబంధించిన వ్యవహారంలో తనను మంత్రి పదవి నుంచి తొలగించారని మాజీ మంత్రి కొండా సురేఖ స్వయంగా చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తుంటే ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేయడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాపాలన కంటే పర్సంటేజీల పాలనే ఎక్కువగా కనిపిస్తోందని విమర్శించారు.రేవంత్ రెడ్డి, పొంగులేటి బిడ్డల వ్యాపారాల కోసమే ఇంటర్మీడియట్ రద్దు కుట్ర.రాష్ట్ర విద్యావ్యవస్థలో కీలకమైన ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేసి పాఠశాల విద్యలో విలీనం చేయాలనే ప్రయత్నాల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల కుటుంబ ప్రయోజనాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి బిడ్డ స్కూల్ ఏర్పాటు చేస్తుండగా, పొంగులేటి బిడ్డ కూడా స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారాలకు అడ్డుగా ఉందనే ఉద్దేశంతోనే ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును, ప్రభుత్వ విద్యావ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచకపోగా లక్షల మందికి కోత.. ఇదేనా సంక్షేమ పాలన కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో 4.71 లక్షల పెన్షన్లను తొలగించి, కొత్తగా కేవలం 4.63 లక్షల పెన్షన్లు మాత్రమే ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంటే కొత్తగా ఇచ్చిన వాటికంటే తొలగించిన పెన్షన్ల సంఖ్యే ఎక్కువగా ఉందని, పెన్షన్లు పెంచినట్లా.. తగ్గించినట్లా అని ప్రశ్నించారు. మొదటి ఏడాది లక్షన్నర, రెండో ఏడాది మరో లక్షన్నర, మూడో ఏడాది లక్షా 20 వేల పెన్షన్లకు కోత పెట్టారని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2,000 పెన్షన్‌నే కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.4,000 పెన్షన్ హామీని అమలు చేయలేదని విమర్శించారు.మహిళలకు రూ.85,500 బాకీ.. రూ.1.50 లక్షలు చెల్లించే దమ్ముందా ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఆడబిడ్డలను మోసం చేసి కాంగ్రెస్ ఓట్లు వేయించుకున్నదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి



వచ్చి 36 నెలలు గడిచినా ఆ హామీని అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ.85,500 బకాయి పడ్డారని తెలిపారు. ఇతర పెండింగ్ హామీలను కూడా కలిపితే ఒక్కో మహిళకు రూ.1.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం లక్షాధికారులను కూడా చేయలేకపోయిందని విమర్శించారు. మహిళలకు రూ.1.50 లక్షల చొప్పున చెల్లించి లక్షాధికారులను చేసి చూపించాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. ఈ హామీని నెరవేరిస్తే తాను శాశ్వతంగా రాజకీయాలను వదిలిపెట్టి వెళ్లిపోతానని ప్రకటించారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, విద్యార్థులకు రూ.10 వేల నుంచి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం వంటి హామీలను కూడా కాంగ్రెస్ విస్మరించిందన్నారు. వరంగల్ అభివృద్ధిలో బీఆర్ఎస్ ముద్ర.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం.కేసీఆర్ పాలనలో వరంగల్‌ను ప్రధాన పారిశ్రామిక, విద్యా, వైద్య, ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 'వై నాట్ వరంగల్' లక్ష్యంతో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. 24 అంతస్తులు, 2,250 పడకలు, 35 వైద్య విభాగాలతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని చెప్పారు. జనగామ, మహబూబాబాద్ ఆసుపత్రుల పనులు కూడా దాదాపు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఆరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేసి వైద్య విద్యకు పెద్దపీట వేశామని వివరించారు. మడికొండ ఐటీ పార్కులో ఎల్ అండ్ టీ మైండ్‌ట్రీ, సైయెంట్, టెక్ మహీంద్రా, క్వాడ్రంట్ వంటి కంపెనీలను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో కిటెక్స్, గణేశా ఎకోస్పియర్, యంగ్‌వన్ వంటి పరిశ్రమలను తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించామన్నారు. మిషన్ భగీరథ ద్వారా వరంగల్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకున్నామని, సుమారు రూ.150 కోట్లతో రెండు సమీకృత కలెక్టరేట్ భవనాలు నిర్మించామని, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని కూడా ముందుకు తీసుకెళ్లామని గుర్తుచేశారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో వరంగల్ అభివృద్ధికి నిధుల వరద పారిందని, కాకతీయుల వైభవం, స్ఫూర్తి అడుగడుగునా కనిపించేలా నగరాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేశామని చెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా వరంగల్‌కు ఒక్క కొత్త ఐటీ కంపెనీని, ఒక్క కొత్త టెక్స్‌టైల్ పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయిందని విమర్శించారు. ఉన్న పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు, ఉద్యోగాల కంటే కాంగ్రెస్ నాయకులకు కమీషన్లు, పర్సంటేజీలపైనే ఎక్కువ ఆసక్తి ఉందని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మిగిలిన 10 శాతం పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో పూర్తి చేయలేకపోయిందని కేటీఆర్ విమర్శించారు. పేదల కోసం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి చేసి ప్రారంభించడంపై దృష్టి పెట్టకుండా, ముఖ్యమంత్రి ప్రైవేట్ మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వెళ్లడాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ కాదు.. ఫ్యూచర్ ఉన్న సిటీ వరంగల్, హైదరాబాద్ సమీపంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం భూములు సేకరించి, పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించిందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ పేరు మార్చి ఫ్యూచర్ సిటీ అని ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ అంటే పేరు మార్చడం కాదని, భవిష్యత్తుకు భరోసా కల్పించే అభివృద్ధి సాధించడమని అన్నారు. నిజమైన ఫ్యూచర్ ఉన్న సిటీ వరంగల్ అని స్పష్టం చేశారు.



వరంగల్‌ను ప్రధాన ఐటీ, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యతను భవిష్యత్తులో తాము తీసుకుంటామని చెప్పారు.కాళోజీ కళాక్షేత్రంలో కూడా కార్యాలయమా ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరు మీద 1,217 మంది కూర్చునే సామర్థ్యంతో నిర్మించిన కళాక్షేత్రంలో కూడా కార్యాలయం ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. కవులు, కళాకారులు, రచయితల కోసం నిర్మించిన కళాక్షేత్రాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చాలనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వరంగల్ ప్రజల వ్యతిరేకతతోనే ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందని అన్నారు. వరంగల్ సాంస్కృతిక వైభవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.సాగునీటి నిర్వహణలోనూ కాంగ్రెస్ వైఫల్యం.గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. దేవాదుల పంపులు, కన్నెపల్లి మోటార్లను సమర్థంగా నిర్వహించి నీటిని వినియోగించుకోవాల్సిన సమయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. చెరువులు, రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వానికి సరైన ప్రణాళిక, చిత్తశుద్ధి లేవని మండిపడ్డారు.హామీలపై ప్రశ్నిస్తే బూతులే సమాధానంగా చెబుతున్న ముఖ్యమంత్రి.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు, రైతుల సమస్యలు, నిరుద్యోగం, పారిశ్రామిక అభివృద్ధి వంటి ఎన్నో సమస్యలు ఉంటే ముఖ్యమంత్రికి మాత్రం కేసీఆర్ గడ్డం ఒక్కటే సమస్యగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. "నా గడ్డం నీకేం అడ్డం వచ్చింది రేవంత్ రెడ్డి?" అని ప్రశ్నించారు. బూతులు మాట్లాడటం తప్ప రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసిందేమీ లేదని విమర్శించారు.ఓరుగల్లు గడ్డతో నాది ఉద్యమ అనుబంధంవరంగల్‌తో తనకు విడదీయలేని అనుబంధం ఉందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇదే వరంగల్‌లో కాగడాల ప్రదర్శనలో పాల్గొన్న రోజులు, 17 ఏళ్ల క్రితం నవంబర్ 29న అరెస్టయి వరంగల్ సెంట్రల్ జైలులో గడిపిన సందర్భం తనకు ఇప్పటికీ గుర్తున్నాయని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం సాగిన ప్రతి కీలక సందర్భంలోనూ వరంగల్ అండగా నిలిచిందని, ఉద్యమ మహాగర్జన నుంచి తెలంగాణ రజతోత్సవ సభ వరకు ఓరుగల్లు ప్రజలు అందించిన మద్దతును ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.కాంగ్రెస్, బీజేపీలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. తెలంగాణ ఆత్మగౌరవం కోసం 1,200 మంది బిడ్డలు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ పెద్దల ముందు మోకరిల్లుతున్నారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే అధిష్ఠానాల మెప్పే వారికి ముఖ్యమైందన్నారు. కాకతీయుల పౌరుషానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఓరుగల్లు గడ్డపై కాంగ్రెస్, బీజేపీల రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఇచ్చిన హామీల అమలు తీరును బేరీజు వేసుకుని ఓటు వేయాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని, మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో నెలకొన్న పరిస్థితులను ప్రజలు పోల్చి చూడాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, ఇంకా 500 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని కేటీఆర్ ప్రకటించారు. 2028లో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తెచ్చుకుంటేనే వరంగల్ అభివృద్ధికి భరోసా ఉంటుందని, ప్రజల సంక్షేమం భద్రంగా ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి పరీక్షా సమయంలోనూ ఓరుగల్లు అండగా నిలిచిందని, భవిష్యత్తులోనూ వరంగల్ ప్రజల ఆశీర్వాదం బీఆర్ఎస్‌కు ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

నాయకత్వం అంటే ఒక యజ్ఞం..
AI యుగంలో మానవీయ విలువలే అసలైన గీటురాయి: దేబ్జానీ ఘోష్

కృత్రిమ మేధ యుగంలో నాయకత్వానికి కొత్త నిర్వచనం అవసరమని నీతి ఆయోగ్ విశిష్ట సభ్యురాలు దేబ్జానీ ఘోష్ అభిప్రాయపడ్డారు. సాంకేతికత కంటే ప్రజల జీవితాల్లో వచ్చే మార్పే ముఖ్యమని వివరించారు. మానవీయ విలువలు, జవాబుదారీతనం, నిరంతర అభ్యాసం, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకోవడం వంటి నాలుగు కీలక నాయకత్వ సూత్రాలను తన ప్రత్యేక వ్యాసంలో ప్రస్తావించారు.నాయకత్వం అంటే ఒక యజ్ఞం.. కృత్రిమ మేధ (ూ×) యుగంలో మానవీయ విలువలే అసలైన గీటురాయంటూ నీతి ఆయోగ్ విశిష్ట సభ్యురాలు దేబ్జానీ ఘోష్ వివరించారు.. ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ గురించి ఓ ప్రత్యేక వ్యాసాన్ని పంచుకున్నారు.2012లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన తొలి సమావేశం నా మదిలో ఎప్పటికీ చెరిగిపోదు. అప్పట్లో ఒక అంతర్జాతీయ టెక్నాలజీ సంస్థకు దక్షిణాసియా విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టి, గుజరాత్ పాఠశాలల్లో కంప్యూటర్ల ద్వారా విద్యావ్యవస్థను ఎలా మార్చవచ్చో వివరించేందుకు వెళ్లాను. మేము తీసుకొస్తున్న సాంకేతికత ఎంత అద్భుతమైనదో వివరిస్తూ నేను సిద్ధం చేసిన ప్రజెంటేషన్‌ను ఆయన ఎంతో ఓపికగా విన్నారు . ఆ తర్వాత ఒకే ఒక్క సూటి ప్రశ్న వేశారు: "దీనివల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనం ఏమిటి?" నేను టెక్నాలజీ గొప్పతనం గురించి మళ్లీ మళ్లీ చెబుతున్నా, ఆయన అదే ప్రశ్నను పునరావృతం చేశారు. కాసేపు ఆగి ఆయన మాటలను లోతుగా ఆలోచించినప్పుడు నాకు అసలు సత్యం బోధపడింది. ప్రాసెసర్‌లోని ట్రాన్సిస్టర్ల సంఖ్య లేదా దాని వేగం టెక్నాలజీకి కొలమానం కాదు; సామాన్యులు దాన్ని ఎలా ఉపయోగించుకుంటున్నారు, వారి అనుభవాలను అది ఎలా మారుస్తోంది, అంతిమంగా వారి జీవితాల్లో ఎలాంటి మార్పు తెస్తోంది అన్నదే నిజమైన ప్రమాణం. సాంకేతికతను దాని సామర్థ్యంతో కాకుండా, అది చూపే ప్రభావం (×ఎజ్ఞుఖ్ష్) ఆధారంగా కొలవాలని ఆయన నాకు నేర్పారు. ఆ పాఠానికి నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని. నేడు మనం అత్యంత కీలకమైన సాంకేతిక పరివర్తన దశలోకి అడుగుపెడుతున్న వేళ, ఆ పాఠం మునుపెన్నడూ లేనంత ప్రాధాన్యతను సంతరించుకుంది. నేటి టెక్ పరిశ్రమ మానవ మేధస్సును మించే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ూ+×) రూపకల్పన కోసం పరుగులు పెడుతోంది. కానీ, ఇది మానవాళికి ఏం చేస్తుందనే ప్రశ్నను మనం తగినంతగా వేసుకుంటున్నామా? మరింత శక్తివంతమైన యంత్రాలను నిర్మించడం కంటే, ఆ శక్తితో మానవ పురోగతిని ముందుకు తీసుకెళ్లడమే ఏఐ పరిశ్రమకు దిక్సూచి కావాలి. ఇందుకోసం నాయకత్వ లక్షణాలను పూర్తిగా పునర్నిర్వచించుకోవాలి.